

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శనివారం 21-6-2025 పేజీలు: 16


## మోడీకి ఘన స్వాగతం పలికిన సీఎం, డిప్యూటీ సీఎం





# మహా సవాళ్లు..!




- జీవీఎంసీ కమిషనర్‌గా కేతన్ గార్గ్ నేడు బాధ్యతలు స్వీకరణ
- జీవీఎంసీ నూతన కమిషనర్‌కు సమస్యల స్వాగతం
- అభివృద్ధి పనులకు నిధుల కొరత
- కాంట్రాక్టర్లకు పేరుకుపోయిన బకాయిలు
- సక్రమంగా వెలగని వీధి దీపాలు
- పాలకవర్గంతో సమన్వయం కత్తి మీద సామే
- అన్నింటినీ అధిగమిస్తూనే నగరాభివృద్ధిపై దృష్టి పెట్టడం కీలకం

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టనున్న కేతన్‌గార్గ్‌కు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఐదు నెలల తర్వాత కమిషనర్‌గా ఛార్జ్ తీసుకోబోతున్న ఆయన సవాళ్లను అధిగమిస్తూ.. పాలకవర్గాన్ని సమన్వయం చేసుకోవడం కత్తి మీద సాముగానే కనిపిస్తోంది. అభివృద్ధి పనులకు నిధుల కొరత.. కాంట్రాక్టర్లకు బకాయిల చెల్లింపులు.. నగరంలో అధ్వానంగా పారిశుధ్యం.. టీడీఆర్‌ల రగడ.. అక్రమ నిర్మాణాలు.. ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లు.. ఇలా అనేక అంశాలను అధిగమిస్తూ.. నగరాభివృద్ధిపై కమిషనర్ దృష్టి సారించాల్సి ఉంటుంది. ఒకవైపు నగరంలో పరిస్థితులను అవగాహన చేసుకుంటూనే మరోవైపు కౌన్సిల్‌లో రాజకీయ పార్టీలను సమన్వయం చేసుకుని నగరాభివృద్ధికి ప్రణాళికల రూపకల్పన, వాటి అమలు, జీవీఎంసీ ఆదాయం పెంచడానికి ఆయన ఎటువంటి చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. నూతన కమిషనర్‌గా కేతన్ గార్గ్ బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

### ఆర్థిక ఇబ్బందులు

సుమారు 21 లక్షల మంది జనాభా, రూ.4,762 కోట్ల వార్షిక బడ్జెట్, 626 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిన జీవీఎంసీ రాష్ట్రంలోనే అతిపెద్ద స్థానిక సంస్థగా గుర్తింపు పొందింది. జీవీఎంసీకి ఏటా ఆస్తిపన్ను, ఇతర మార్గాల్లో రూ.500 కోట్లు వరకూ ఆదాయం వస్తుంది. ఆ మొత్తంతో రోడ్లు, డ్రైనేజీలు, రక్షణ గోడలు, చిన్నపాటి వంతెల నిర్మాణం, మరమ్మతులు వంటివి చేస్తుంది. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జీవీఎంసీకి ఆస్తి పన్ను, భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం ద్వారా లభించే ఆదాయాన్ని సీఎఫ్‌ఎంఎస్‌కు మళ్లించారు. దీనివల్ల కొత్త పనులు మాట పక్కన పెడితే...నిర్వహణకు కూడా డబ్బులు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిరది. సీఎఫ్‌ఎంఎస్ నుంచి రావాల్సిన బకాయిల కోసం ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకుండాపోయింది. కొత్త కమిషనర్ జీవీఎంసీ ఆదాయం పెంపుపై దృష్టి సారించాల్సి ఉంటుంది. (తరువాయి 2వ పేజీలో)

## యోగా ఏర్పాట్లను పరిశీలించిన సీఎస్ విజయానంద్



**విశాఖపట్నం, జూన్ 20, మేజర్‌న్యూస్ :** విశాఖ సాగర తీరంలో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ శుక్రవారం పరిశీలించారు. ప్రధాన వేదిక, కంపార్ట్‌మెంట్‌లను, లోపల చేసిన ఏర్పాట్లను, ఎల్‌ఇడి స్క్రీన్, సౌండ్ సిస్టమ్‌ను పరిశీలించారు. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సమన్వయంతో పనిచేయాలని సీఎస్ సూచించారు. ఏర్పాట్లన్నీ పకడ్బందీగా నిర్వహించాలని, ఎటువంటి అసౌకర్యం కలగ కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో వైద్యారోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అద్భుత యోగా ఘట్టానికి సాగర తీరం ముస్తాబు



7వ పేజీలో


## వైసీపీ ఆధ్వర్యంలో యువత పోరుబాట



- 23 న జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా
- పెద్ద సంఖ్యలో యువత పాల్గొనాలి
- మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్

**శ్రీకాకుళం, జూన్ 20, మేజర్ న్యూస్ :** 23వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వైసిపి ఆధ్వర్యంలో (తరువాయి 2వ పేజీలో)

## గిన్నిస్‌బుక్ రికార్డు దిశగా సూర్య నమస్కారాలు



**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు దిశగా 25వేల మంది గిరిజన విద్యార్థులతో శుక్రవారం ఏయూ ఇంజనీరింగ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన సూర్య నమస్కారాల కార్యక్రమం గ్రాండ్ సెక్సస్ అయింది. 108 నిమిషాల పాటు 108 సూర్య నమస్కారాలతో గిరిజన విద్యార్థులు రికార్డు సృష్టించారు. గతంలో ఇదే ప్రాంతంలోని 21 వేల మంది గిరిజన విద్యార్థులతో సాధించిన వారి రికార్డును వారే తిరగరాశారు. ముందుగా యోగా శిక్షకులు కటిమిశెట్టి రమేష్ శంఖారావంతో సూర్య నమస్కారాలు ప్రారంభమయ్యాయి. 25 వేల మంది విద్యార్థులు భాస్కర నామ స్మరణతో సూర్య నమస్కారాలు చేశారు. ఈ నమస్కారాలను (తరువాయి 2వ పేజీలో)

## యోగాంధ్రకు సర్వం సిద్ధం



**విశాఖపట్నం, జూన్ 20, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి విశాఖ సర్వాంగ సుందరంగా సిద్ధమైంది. ఈ నెల 21న ఉదయం 6.30 నుంచి 7.50 గంటల వరకూ నిర్వహించనున్న యోగా ప్రదర్శనలో దాదాపు 5లక్షల మంది పాల్గొంటారని అధికార యంత్రాంగం ప్రకటించింది. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకూ 30.16 కిలోమీటర్ల పొడవునా 3.6 లక్షల మందికి ఏర్పాట్లు చేసింది. ఒక్కో కంపార్ట్‌మెంట్‌లో సుమారు వెయ్యి మంది చొప్పున పట్టేలా ఈ మార్గాన్ని 326 భాగాలుగా విభజించింది. అలాగే యోగాసనాలు వేసేవారి కోసం పచ్చటి కార్పెట్లు పరిచారు. బీచ్‌రోడ్డుకు అనుసంధానంగా ఉన్న రహదారులు, ఆంధ్ర విశ్వవిద్యాలయం, నగరంలోని విద్యా సంస్థలు, మైదానాల్లో మరో లక్షన్నర మందికిపైగా యోగాసనాలు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. విశాఖ నగరంతోపాటు అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల (తరువాయి 2వ పేజీలో)





విశాఖలో శనివారం జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీకి ఘన స్వాగతం పలుకుతున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రి లోకేష్

## మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై అవగాహన



**విశాఖపట్నం, జూన్ 20, మేజర్‌న్యూస్ :** సీఆర్‌పీఎఫ్ 198 బెటాలియన్ నేవల్ కోస్ట్ బ్యాటరీ విశాఖపట్నం ఆధ్వర్యంలో "నాషా ముక్త భారత్ పఖ్వాడా" మాదకద్రవ్యాల అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. జూన్ 26 అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విశాఖలోని నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) సహకారంతో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) యొక్క 198 బెటాలియన్ ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసింది. పెరుగుతున్న మాదకద్రవ్యాల దుర్వినియోగ ముప్పు గురించి అవగాహన కల్పించారు. ప్రధాని మోడీ ఊహించినట్లుగా 2047 నాటికి మాదకద్రవ్యాల రహిత భారతదేశాన్ని సాధించాలనే జాతీయ నిబద్ధతను బలోపేతం చేయడం లక్ష్యంగా అవగాహన కల్పిస్తున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఆర్‌పీఎఫ్ 198 వ బెటాలియన్ సెకండ్-ఇన్-కమాండ్ మహమ్మద్ రాజి హాజరై మాట్లాడుతూ మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టడంలో సిబ్బంది, స్థానిక సమాజంలో అవగాహనను పెంపొందించడంలో భద్రతా దళా%ఖ%అ, వివిధ సంస్థల కీలక పాత్రను నొక్కి చెప్పారు. 198 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ డిప్యూటీ కమాండెంట్ (పరిపాలన) భగత్ సింగ్ ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరించారు. సీఆర్‌పీఎఫ్ అధికారులు సుబేదార్ మేజర్ వంజీవ్ కుమార్, ఇన్‌స్పెక్టర్ బి. రవి కుమార్, మినిస్టీరియల్ ఇన్‌స్పెక్టర్ పర్మిలా శర్మ, సబ్ ఇన్‌స్పెక్టర్-విక్రమ్ సింగ్, ఎఎస్ఐ మిన్ రాజీవ్ యాదవ్ , కానిస్టేబుల్/నర్సింగ్ అసిస్టెంట్ నరేంద్ర చౌదరి (మాస్టర్ ఆఫ్ సెరిమోనీ) మరియు ఎన్‌సీబీ అధికారులు అభిజీత్ నాయర్ మరియు రోహన్ చౌదరి.

(మొదటి పేజీ తరువాయి)

# మహా సవాళ్లు..!

### పేరుకుపోయిన కాంట్రాక్టర్ల బిల్లులు

జీవీఎంసీ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు బకాయిల చెల్లింపు వ్యవహారం కమిషనర్‌కు తలనొప్పిగా మారనుంది. కాంట్రాక్టర్‌లకు జీవీఎంసీ సుమారు రూ.400 కోట్లకు పైగా బకాయిలు ఉన్నట్లు తెలుస్తోంది. గత ఏడాదిన్నరగా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం లేదు. గత ఐదు నెలలుగా పూర్తి స్థాయి కమిషనర్ లేకపోవడంతో ఈ బిల్లులపై ఇంచార్జ్ కమిషనర్ దృష్టి పెట్టలేదు. దీంతో కాంట్రాక్టర్లు చేసిన పనులకు బిల్లుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాత బకాయిలు ఇవ్వకపోవడంతో కొత్త పనులు చే సేందుకు కాంట్రాక్టర్లు ఆసక్తి చూపించడం లేదు. ఇదే కొనసాగితే భవిష్యత్తులో జీవీఎంసీ అభివృద్ధి పనులకు కాంట్రాక్టర్లు ముందుకొచ్చే పరిస్థితి లేకుండా పోతోంది. ఈ నేపథ్యంలో కమిషనర్‌పై పాలకవర్గం నేతలు ఒత్తిడి పెంచడం ఖాయంగా కనిపిస్తోంది. ఖజానా ఖాళీ అయిన తరుణంలో రూ.వందల కోట్లు బిల్లులు ఎలా చెల్లించాలన్నది నూతన కమిషనర్‌కు సవాలుగా మారనుంది.

### గాడి తప్పిన పారిశుధ్య నిర్వహణ

ఐదు నెలలుగా జీవీఎంసీకి కమిషనర్ లేకపోవడంతో నగరంలో పారిశుధ్య నిర్వహణ పూర్తిగా గాడితప్పింది. గతంలో కమిషనర్ వారంలో రెండు, మూడు రోజులు ఉదయమే క్షేత్ర స్థాయి పర్యటనలు చేసేవారు. దీంతో పారిశుధ్య సిబ్బంది కూడా కాలువల్లో పూడికతీత, చెత్త తరలింపుపై శ్రద్ధ పెట్టేవారు. కానీ ఐదు నెలలుగా ఆ పరిస్థితి లేకపోవడంతో కాలువలు చెత్తా చెదారాలతో నిండిపోయి ఉన్నాయి. వర్షాకాలం సమీపించిన నేపథ్యంలో చెత్త తీయని పక్షంలో చిన్నపాటి వర్షాలకే కాల్వలు పొంగి రహదారుల జలమయమయ్యే పరిస్థితులు తలెత్తుతాయి. అలాగే నగరంలో జ్వరాలు, ఇతర రోగాలు ప్రబలే అవకాశముంటుంది. కొత్త కమిషనర్ దీనిపై వెంటనే దృష్టి సారించాల్సిన అవసరముంది.

### టీడీఆర్‌ల రగడ

గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆపార్టీ నేతల ఆదేశాలకు అనుగుణంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారనే విమర్శలు ఉన్నాయి. సిరిపురం జంక్షన్‌లోని సీబీసీఎన్‌సీ భూమిపై వివాదం నడుస్తున్నప్పటికీ అక్కడ భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ స్థలంలో కొంత భూమి భవిష్యత్తులో రోడ్డు విస్తరణలో పోతుందని రూ.65 కోట్లు టీడీఆర్‌ను జారీచేశారు. అలాగే బక్కన్నపాలెంలో 15 ఏళ్ల కిందట నిర్మించిన రోడ్డులో స్థలం పోయిందంటూ ఒక వ్యక్తికి రూ.208 కోట్ల విలువైన టీడీఆర్‌ను జారీచేశారు. ఇలా గతంలో జారీ చేసిన అనేక టీడీర్లపై దీర్ఘకాలంగా రగడ జరుగుతోంది. వీటన్నింటిపై జీవీఎంసీ కొత్త కమిషనర్ దృష్టి సారించాల్సిన అవసరముంటుంది.

### పాలకవర్గంతో సమన్వయం కీలకం

జీవీఎంసీకి ఇంకా కేవలం 10 నెలలు మాత్రమే పాలకవర్గం ఉండనుంది. అప్పటి వరకు ఈ పాలకవర్గంతో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాల్సి ఉంటుంది. ఈ కాలంలో మూడు కౌన్సిల్ సమావేశాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. వీటిని సమర్ధవంతంగా నిర్వహించాల్సి ఉంటుంది. కొన్ని అంశాల విషయంలో వైసీపీ సభ్యుల నుంచి వ్యతిరేకత వ్యక్తమయ్యే పరిస్థితి తలెత్తే ఛాన్స్ ఉంటుంది. పాలక, ప్రతిపక్ష సభ్యులను సమన్వయం చేసుకోవడం కొంత కత్తి మీద సామనే చెప్పుకోవాలి. ఇటువంటి పరిస్థితుల్లో కొత్త కమిషనర్ ఎలా నడుకుచుంటారో చూడాలి.

# యోగాంధ్రకు సర్వం సిద్ధం

నుంచి తరలివచ్చే వారికోసం బస్సులు సిద్ధం చేస్తున్నారు. ఏ జిల్లాకు చెందినవారు ఏ కంపార్టు మెంట్లకు రావాలో ఇప్పటికే ఆయా జిల్లాల యంత్రాం గాలకు సమాచారం అందించారు. ప్రతి కంపార్టు మెంట్‌కు అధికారులను, వలంటీర్లను నియమించారు. యోగా వేడుకలో పాల్గొనేందుకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు శుక్రవారం రాత్రికి విశాఖకు చేరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఇతర ప్రముఖుల కోసం ఆర్కే బీచ్‌రోడ్డులోని కాళీమాత ఆలయం సమీపాన ప్రధాన వేదిక ఏర్పాటుచేశారు. ప్రధాన వేదిక వద్ద నుంచి పార్క్ హెూటల్ వరకూ 18వేల మంది ఈ యోగా కార్యక్రమంలో పాల్గొంటారు. వేదిక ముందు భాగంలో నేవీ అధికారులు, ఉద్యోగులకు అవకాశం కల్పిస్తారు. ఆర్కే బీచ్‌రోడ్డు లో ప్రధాన వేదికకు ప్రత్యామ్నాయంగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో 15వేల మంది పాల్గొనేందుకు షెడ్లు వేశారు. మంత్రులు, ఉన్నతాధికారులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

# వైసీపీ ఆధ్వర్యంలో యువత పోరుబాట

యువత పోరుబాట నిర్వహిస్తామని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. ఏడాది కూటమి పాలనలో యువతకి నిలువునా మోసం చేశారని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ హామీని అమలు చేయక, కనీసం నిరుద్యోగ భృతి కూడా ఇవ్వకపోవడం అత్యంత బాధాకరమని, వైసిపి ఆధ్వర్యంలో యువత ఎదుర్కొంటున్న సమస్యలపై డిమాండ్లతో కూడినవినతి పత్రం కలెక్టర్ కు అందజేసే కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ కూటమి సర్కారుపై నిరసన గళం తెలియజేసే ఈ కార్యక్రమం యువజన విభాగం ఆధ్వర్యంలో జరుగుతుందని అన్ని నియోజకవర్గాలు నుండి యువత అధిక సంఖ్యలో హాజరై యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ డిప్యూటీ సీఎం జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

# గిన్నిస్‌బుక్ రికార్డు దిశగా సూర్య నమస్కారాలు



పరిశీలించి, రికార్డు చేసిన గిన్నిస్ బుక్ ప్రతినిధులు ఆదివారం రికార్డును ప్రకటించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన కేంద్ర మంత్రి ప్రతాపరావు సహదేవ్ మాట్లాడుతూ ముందుగా 108 నిమిషాల్లో 108 సూర్య నమస్కారాలు చేసిన గిరిజన విద్యార్ధులకు అభినందించారు. లక్షలాధిమందితో సాగరతీరంలో యోగా డే నిర్వహించడం అభినందనీయమన్నారు. సూర్యనమస్కారాలు చేయడం వలన ఉపయోగాలను విద్యార్ధులకు తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ విశాఖ వేదికగా 25 వేల మంది గిరిజన విద్యార్ధులు చేసిన సూర్యనమస్కారాలు చరిత్ర సృష్టించాయన్నారు. యావత్ భారతదేశమే కాదు ప్రపంచమే తమవైపు చూసేలా విద్యార్ధుల కమిట్ మెంట్, పట్టుదల చూస్తే తనకు ఎంతగానో ముచ్చటేస్తుందన్నారు. ఇకపై ప్రతి స్కూల్‌లో వారంలో ఒకరోజు యోగా జరుగుతుందని చెప్పారు. విద్యార్ధులు క్రమ శిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఆంధ్రప్రదేశ్ అంటే ఎనలేని అభిమానమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పదంలో నడవడానికి కేంద్రం ఎంతగానో సహాకరిస్తుందన్నారు. రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ గిరిజన విద్యార్ధులు మరో సారి సత్తా చూపించారన్నారు. గతంలో తాము రాసుకన్న రికార్డును వారే మళ్లీ తిరగ రాసుకోవడం ఆనందంగా ఉందన్నారు. నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా విద్యా వ్యవస్తలో అనేక మార్పులు తీసుకువచ్చారన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ రిసార్ట్స్‌ను సీజ్ చేయాలి: ఐద్వా రాష్ట్ర కమిటీ



**అరకులోయ,జూన్ 20,మేజర్ న్యూస్:** అవినీతి,అక్రమ కార్యకలాపాలకు అడ్డాగా మారిన ఆర్ ఆర్ రిసార్ట్స్ ను తక్షణమే సీజ్ చేయాలని రాష్ట్ర ఐద్వా కమిటీ సభ్యురాలు వి.వి.జయ డిమాండ్ చేశారు.రిసార్ట్స్ ముసుగులో ఆర్ ఆర్ రిసార్ట్స్ యజమాని గిరిజన చిన్నారులతో అవినీతి,అక్రమ కార్యకలాపాలు చేయిస్తున్నారన్న ఆరోపణలు, విమర్శలపై స్పందించిన రాష్ట్ర ఐద్వా కమిటీ సభ్యురాలు ఈ సంఘటనపై శుక్రవారం ఆరా తీశారు.పద్మాపురం మేజర్ పంచాయతీకి చెందిన పలు గ్రామాల్లో ఆమె పర్యటించి గిరిజనులతో ప్రత్యేకంగా సమావేశమై ఈ ఆరోపణలు, విమర్శలపై నిజ నిజాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు వి.వి. జయ విలేకరులతో మాట్లాడుతూ ధనర్జనే ధ్యేయంగా పెట్టుకున్న ఆర్ ఆర్ రిసార్ట్స్ నిర్వాహకుడు గిరిజన బాలలను అడ్డం పెట్టుకొని గంజాయి రవాణాకు పాల్పడుతున్నట్లు తెలిసిందన్నారు.ఈ మేరకు ఆర్ ఆర్ రిసార్ట్స్ నిర్వహణపై, రిసార్ట్స్ యజమాని కదలికలపై సమగ్ర దర్యాప్తు జరిపి తగు చర్యలు తీసుకోవాలని వి.వి.జయ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పద్మాపురం మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ భగత్ రాం, గిరిజన సంఘం నాయకులు రామన్న,సునీత,స్వాతి పాల్గొన్నారు.




## "యోగాంధ్ర" కార్యక్రమానికి స్కూలు పిల్లలు



**సబ్బవరం, జూన్ 20, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం నుండి ఆర్టీసీ బస్సులలో "యోగాంధ్ర" కార్యక్రమానికి స్కూల్ పిల్లల్ని తీసుకువెళ్లడం జరిగింది. ఈ విషయంపై ప్రభుత్వ అధికారులు స్కూలు పిల్లల్ని ఆర్టీసీ బస్సు లలో తరలించారు. వారికి కావలసిన భోజన సదుపాయాలు గవర్నమెంట్ హై స్కూల్లో తయారు చేయడం జరిగింది. జనసేన కార్యకర్తలు పిల్లల్ని జాగ్ర త్తగా తీసుకుని రావాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆదేశించారు.

## పాఠశాలలు సందర్శించిన జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు

### వర్రీ పరదేశి నాయుడు వెన్నెల నరసింహారావు



**పరవాడ, జూన్ 20, మేజర్‌న్యూస్:** యోగంధ్ర కార్యక్రమం లో భాగం గా తానం, పరవాడ, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను శు క్రవారం మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు వర్రి పరదేశి నాయుడు,వెన్నెల నరసింహారావు,ఎన్ఆర్ జి ఎస్ స్పెషల్ ఆఫీసర్ ఎన్ సరోజిని సందర్శించారు.అక్కడ విద్యార్థులు కు వండే ఆహార పదార్థాలు ను పరిశీలించారు.యోగాంధ్ర కార్యక్రమానికి వెళ్లే సుమారు 500 మంది స్కూలు విద్యార్థులకు వర్రీ పరదేశి నాయుడు, వెన్నెల నరసింహరావు లు తమ సొంత ఖర్చు తో మంచినీరు సదుపాయం కల్పించి మిగిలిన విషయాలు లో అధికారులు విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమకూర్చాలని కోరారు.

## యోగాంధ్రకి కశింకోట మండలం నుండి బయలుదేరిన 36 బస్సులు

**కశింకోట, జూన్ 20, మేజర్‌న్యూస్:** కశింకోట మండలం నుండి విశాఖపట్నంలో జరుగు యోగ ఆంధ్ర కార్యక్రమానికి 36 బస్సులలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు బయలుదేరి వెళ్లారు. ముందుగా వచ్చిన విద్యార్థులకు కశింకోట మండల విద్యాశాఖ అధికారులు పీవీ సురేష్, కె ఎస్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో వసతి ఏర్పాట్లు జిల్లా పరిషత్ బాలురు, బాలికల పాఠశాలలో ఏర్పాటు చేశారు. మండలం నుండి విశాఖపట్నంలో జరుగు యోగంధ్ర కార్యక్రమానికి అధిక సంఖ్యలో బయలుదేరడానికి ఎంపీడీవో వివి రవికుమార్, తహసీల్దార్ జి. సత్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారులు పీవీ సురేష్, కె ఎస్ ఎన్ మూర్తి పటిష్టంగా తీసుకొని అధిక సంఖ్యలో యోగాంతర కార్యక్రమంలో పాల్గొనడానికి బయలుదేరి వెళ్లారు.

## ప్రజా బలం లేకుండా నిర్ణయం తీసుకోవడం సరికాదు

**అచ్యుతాపురం, జూన్ 20, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలంలో 15 రోజుల క్రితం మండల అధ్యక్షులను ఏకపక్షంగా నిర్ణయించడం సరికాదని పార్టీ పెద్దలు మంత్రి కొల్లి రవీంద్ర జిల్లా ఇంచార్జ్, బత్తుల తాతయ్యబాబుకు స్థానిక నాయకులు వినతిపత్రాన్ని అందించారు. అచ్యుతాపురంలో గల స్థానిక ఎస్ కే ఆర్ నందు






సమావేశం ఏర్పాటు చేసిన సమావేశంలో అందరి అభిప్రాయం మేరకు ఐక్యంగా ఉండి మండల అధ్యక్షులుని ఎన్నుకోవాలని మంత్రి రవీంద్ర తెలిపారు. పప్పల చలపతిరావు శుక్రవారం ఏకపక్షంగా మండల అధ్యక్షులు పేరును ప్రకటించడం బాధాకరమని టీడీపీ సీనియర్ నాయకులు జనపరెడ్డి నర్సింగరావు, కునిశెట్టి రమణ, కర్రీ వెంకటరమణ, మండల సీనియర్ నాయకులు వాపోతున్నారు.ఈ నిర్ణయం పై రాష్ట్ర మంత్రి కొల్లి రవీంద్ర, బత్తుల తాతబాబు ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు సీనియర్ నాయకులకు కలిసి వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఈ ఏకపక్ష నిర్ణయానికి మండలంలో ఉన్న సీనియర్ నాయకులు ముఖం చాటేశారని, ఈ నిర్ణయంలో ఎటువంటి మార్పు లేకుండా పప్పల చలపతిరావు ప్రకటించడం బాధాకరమని, కార్యకర్తలు అందరిని సమన్వయం చేసి నిర్ణయాలు వెనక్కి తీసుకుని మండలంలో ఉన్న సీనియర్ కార్యకర్తలతో ఓటింగ్ ఏర్పాటు చేసి మండల అధ్యక్షుడుని ప్రకటించాలని మండల నాయకులు,యువకులు కోరుతున్నారని,ఇప్పటికైనా ఈ నిర్ణయం పై ఆలోచన చేసి కార్యకర్తల సమావేశంలో ప్రకటించాలని మండల టీడీపీ సీనియర్ నాయకులు కోరారు. కోలా మహేష్,నాగేశ్వరరావు మామిడి శివ అప్పారావు, బండి అప్పారావు,కొయ్య మహాలక్ష్మి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు,సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## అడిగార్ల అప్పలనాయుడు జ్ఞాపకార్థంగా ఉచిత వైద్య శిబిరం



**అచ్యుతాపురం, జూన్ 20, మేజర్‌న్యూస్:** శ్రీ విష్ణు హాస్పిటల్ మరియు సురక్ష హెల్త్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు, ఈ వైద్య శిభిరంలో డాక్టర్ అడిగార్ల సుధీర్, డాక్టర్ మౌనికా, డాక్టర్ సందీప్, డాక్టర్ సత్య, డాక్టర్ జగదీష్, డాక్టర్ వెంకట్ 160 మందికి వైద్య పరీక్షలు జ్వరం, దగ్గు తలనొప్పి, జలుబు, కడుపు నొప్పి, కిల్ల నొప్పులు, బీపీ, షుగర్, పరీక్షలు చేసి, ఉచితముగా మందులు అందచేశారు, అంతే కాకుండా దంత మరియు దవడ సమస్యలకి, చర్మ మరియు జుట్టు సమస్యలు అనగా మొటిమలు, తామర, దురదలు ,కణితలు, పులిపిరి కాయలు, అవంచిత రోమాలు, మొఖము పైన నల్ల మచ్చలకి, జుట్టు రాలిపోవటం, బట్ట బుర్ర, పెనుకొరుకుడు, చుండ్రుకి పరీక్షలు చేసి మందులు మరియు సలహాలు, చూచినలు ఇవ్వడం జరిగింది. ముఖ్య అతిధులు రామన్నపాలెం ప్రెసిడెంట్ డ్రీమ్స్ నాయుడు బాబు ఎంపిటీసీ లాలం శ్రీను మాజీ ఎంపీటీసీ బాబు వైస్సార్ సీపీ నాయకలు నాయుడు బాబు కిట్స్ స్కూల్ రెడ్డి గణేష్ ప్రసన్న, సన్ రైస్ డైగ్నోష్టిక్స్ సోంశేఖర్ గారు విచ్చేసారు.

## ఘనంగా రెవెన్యూ దినోత్సవం



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 20, మేజర్‌న్యూస్:** ప్రభుత్యం కు ప్రజలకు వారధిగా రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారని కలెక్టర్ విజయకృష్ణ న్ అన్నారు. శుక్రవారం రెవెన్యూ దినోత్సవం వేడుకల ను కలెక్టర్ కార్యాలయంలో ఘనం గా జరుపుకున్నారు. కార్యాలయంలో అధికారులు, ఉద్యోగులు తో కలసి కలెక్టర్ విజయ్ కృష్ణన్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా. కలెక్టర్ విజయ్ కృష్ణన్ మాట్లాడుతూ రెవిన్యూ అధికారులు ఉద్యోగులు 24 గంటలు విధినిర్వహణ లో ఉంటారని అంటూ ప్రజలకు, ప్రభుత్యం కు మధ్య వారదులుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఅర్ఓ సత్యనారాయణ , పలువురు తహసీల్దార్ లు , ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## తట్టబంద సబ్ స్టేషన్ పరిధిలో వ్యవసాయ బోరు

### బావులకు ప్రత్యేక విద్యుత్ లైన్



**రావికమతం, జూన్ 20, మేజర్‌న్యూస్:** మండలంలో తట్టబంద విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ వ్యవసాయ బోరు బావులకు ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటు పనులకు సర్పంచ్ రమణ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలో తోడుకూరపాలెం, గొంప, గుడ్డిప, కసిరెడ్డిపాలెం తదితర గ్రామాలలో ప్రస్తుతం గృహ విద్యుత్తు, వాణిజ్య, అగ్రికల్చర్ వినియోగదారులకు ఒకే విద్యుత్ లైన్ ఉంది . దీనివలన గృహ వినియోగదారులకు 24 గంటలు విద్యుత్ సరఫరా ఇవ్వడానికి ఆటంకం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు గుర్తించారు. దీనిని నివారించడానికి అగ్రికల్చర్ వినియోగదారులకు ప్రత్యేక విద్యుత్తు లైను ఏర్పాటు చేయడానికి నిర్ణయించింది. ఈ మేరకు పనులును శుక్రవారం సర్పంచ్ రమణ ప్రారంభించారు. సాధ్యమైనంత త్వరలో ఈ పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను కోరారు.

## శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం



**కశింకోట, జూన్ 20, మేజర్‌న్యూస్:** మండలంలోని వెదురుపర్తి గ్రామంలో గురువారం రాత్రి శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి పండగ మహోత్సవం ఘనంగా గ్రామస్తులు నిర్వహించారు. అమ్మవారి ఆలయం వద్ద గురువారం ఉదయం నుండి ప్రత్యేక అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని అమ్మవారికి సారే చీర రవికెలు, పసుపు కుంకాలు, పండ్లు పుష్పాలతో పూజలు జరిపారు. సాయంత్రం గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుకల వెంకటరమణ, కొత్తెం రాము, సగరపు సన్యాసినాయుడు, పందల నాయుడు, మదీనా నాయుడు, సర్పంచ్ శనివాడ అరుణ, ముక్కా రమణ, అల్లవరపు హరి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచితంగా సహాయక ఉపకరణాల పంపిణీ



**బాడంగి, జూన్ 20, మేజర్ న్యూస్:** మండలంలోని దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిళ్లు, వీల్‌చెయిర్లు, వినికిడి యంత్రాలను పంపిణీ కార్యక్రమం శుక్రవారం బాడంగి జడ్పీ పాఠశాలలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి రాజేశ్వరి, ప్రధానోపాధ్యాయుడు దత్తి సత్యనారాయణల చేతుల మీదుగా ఉపకరణాలను అందజేశారు. ఈ సందర్భంగా స్పెషల్ ఎడ్యుకేటర్ కొల్లి ఈశ్వరరావు మాట్లాడుతూ "ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేస్తోంది. ఎస్కార్ట్ భత్యం, రవాణా భత్యం, రీడర్ అలవెన్సు, బాలికల స్టైఫండ్, ఫిజియోథెరపీ, ఉచిత ఉపకరణాలు, స్కాలర్షిప్స్, పరీక్షల్లో రాయితీలు, విద్యా మరియు ఉద్యోగ రిజర్వేషన్లు వంటి అనేక సహాయాలు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ లోపాలను అధిగమించి సమాజంలో ముందంజ వేయాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు భవిత ఐఈఆర్పీలు సరిత, సత్యన్నారాయణ, ఉపాధ్యాయులు రమేష్, రామారావు, తిరుపతి, శ్రీను లతో పాటు దివ్యాంగ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దళిత సర్పంచ్‌ని అవమానించిన బీజేపీ ఎమ్మెల్యేపై చర్య తీసుకోండి




**బొబ్బిలి, జూన్ 20, మేజర్ న్యూస్:** కర్నూలు జిల్లా ఆదోని బిజెపి ఎమ్మెల్యే ఒక అధికారిక కార్యక్రమంలో దళిత సర్పంచ్ చంద్రశేఖర్ ను స్టేజ్ పైకి పిలవకుండా అవమానించడం దారుణం. స్టేజ్ పైన తన పక్కనున్న వారు ఆ సర్పంచ్ ఎస్సీ వాడని చెప్పగానే తన కాళ్ల దగ్గర కూర్చోమనడం అన్యాయం. ఇంతకంటే అవమానం మరొకటి లేదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. శంకర్రావు అన్నారు. మనువాద సిద్ధాంతం నర నరాన ఈ ఎమ్మెల్యేకి ఎక్కి పోయిందన్నారు. రాజ్యాంగబద్ధంగా ప్రమాణం చేసిన ఈ ఎమ్మెల్యే కుల వివక్షత ఎలా చూపిస్తాడని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఆదోని ఎమ్మెల్యే పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు ఎం. ప్రసాదు జి. గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## యోగా జీవన విధానం కావాలి



**బొబ్బిలి, జూన్ 20: మేజర్ న్యూస్:** 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్రాను విజయవంతం చేయాలని రోటరీ ,కారుణ్యసంస్థల చైర్మన్ జె సి రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం రోటరీ కార్యాలయ ఆవరణలో సబ్యులకు యోగా పై ఆసనాలపై అవగాహన కల్పించారు. ప్రశాంత జీవన విధానానికి యోగానుఆచరించాలన్నారు. అది ఆరోగ్యకరమైన జీవన శైలికి దోహదం చేస్తున్నదని అన్నారు. శనివారం నిర్వహించనున్న యోగా కార్యక్రమాల్లో పాల్గొని యోగాంధ్రాను విజయవంతం చేయాలన్నారు. అనంతరం వివిధ యోగాసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసన్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ప్రెసిడెంట్ ఎలెక్ట్ శ్రీ హరి, రామ కృష్ణ , కృష్ణ మోహన్ ,శివకాంత్ సభ్యులు పాల్గొన్నారు.





## ప్రాజెక్ట్ పనులను అడ్డుకున్న సారిపల్లి గ్రామస్తులు



**నెల్లిమర్ల, జూన్ 20, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల మండలం సారిపల్లి గ్రామ పరిధిలో జరుగుతున్న తారక రామతీర్థసాగర్ సాగునీటి ప్రాజెక్టు నిర్మాణ పనులను ఆ గ్రామానికి చెందిన ప్రజలు శుక్రవారం అడ్డగించారు. సారిపల్లి గ్రామం నుంచి నెల్లిమర్ల వెళ్లే రహదారిని మూసివేసి, గట్టు నిర్మాణం చేపట్టేందుకు శుక్రవారం యంత్రాలతో కాంట్రాక్టు సిబ్బంది విచ్చేసారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు సుమారు 600 మంది హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. యంత్రాలను అడ్డుకున్నారు. గ్రామానికి చెందిన రహదారిని ఎలా మూసివేస్తారని ప్రశ్నించారు. తమ రహదారికి ప్రత్యామ్నాయం చూపించి, పనులు చేసుకోవాలని సూచించారు. గ్రామ ప్రధాన రహదారి మూసివేస్తే చూస్తూ ఊరుకోమని గ్రామస్తులు హెచ్చరించారు. ప్రాజెక్ట్ నిర్మాణంతో వ్యవసాయ భూములను కోల్పోయి, గ్రామం అన్యాయమైపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పుడు రహదారి కూడా మూసివేస్తే రాకపోకలు ఎలా సాగించాలని ప్రశ్నించారు. గ్రామపెద్దలు బోనుమహంతి ఆదినారాయణ, సారిపల్లి బాబూరావు, మజ్జి రామారావు, ఆల్తి ప్రకాశరావు, పూనుమజ్జి వెంకటరావు, సారిపల్లి గోపాలమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం



**బాడంగి, జూన్ 20, మేజర్ న్యూస్:** ఈ నెల 21వ తేదీన( నేడు )జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో విస్తృతంగా యోగా కార్యక్రమాలు నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మొత్తం 162 ప్రదేశాల్లో, సుమారు 190 యోగా శిక్షకుల సమన్వయంతో ఈ కార్యక్రమాలు జరగనున్నాయి అని ఈ కార్యక్రమంలో విజయవంతం చేయాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు శుక్రవారం ఆయన కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతూ ఉదయం 6:30 గంటల నుంచి 7:30 గంటల వరకు జరిగే ఈ యోగా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, ప్రజలు విశేషంగా పాల్గొనాలనిఆయన కోరారు ఆరోగ్య పరిరక్షణ, మానసిక ప్రశాంతతకోసం యోగా అనుసరణ అత్యంత అవసరం అనే సందేశాన్ని ఈ సందర్భంగా ప్రజలందరికీ అందించనున్నట్లు తెలిపారు ఇదే వేళ, విశాఖపట్నంలో గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పాల్గొననున్న జాతీయ స్థాయి యోగా కార్యక్రమంలో మన మండలానికి చెందిన 247 మంది విద్యార్థి ప్రతినిధులు భాగస్వామ్యం అవుతున్నారని వీరిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆరు బస్సుల్లో, సంబంధిత లైసెన్స్‌డ్ అధికారులతో కలిపి పంపిస్తున్నాట్లు ఆయన తెలిపారు మండల కేంద్రంగా ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో జరిగే యోగా కార్యక్రమంలో కూడా మండలంలోని ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి మనందరం కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు

## నేడు ఈ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత




**నెల్లిమర్ల, జూన్ 20, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల మండలం సతివాడ, గుర్ల రూరల్, కొండవెలగాడ సబ్ స్టేషన్ల పరిధిలో నిర్వహణ పనులు చేపడుతున్న నేపథ్యంలో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు టౌన్ డివిజన్ ఈఈ పి త్రినాథ్ శుక్రవారం తెలిపారు. మండలంలో పినతరిమి, పెద తరిమి,బొప్పడాం, వల్లూరు, బుచ్చన్నపేట, బొప్పడాం, ఒమ్మి, మల్యాడ, పారసాం, గెద్దపేట, కొండగుంపాం, పూతికపేట, గరికిపేట గ్రామాలకు ఉదయం 8 గంటలు నుంచి మధ్యాహ్నం 2 గంటలు వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు. వినియోగదారులు గమనించాలని సూచించారు.

## ఉప తహసీల్దార్‌గా సంజీవ్ కుమార్ బాధ్యతల స్వీకరణ



**పూసపాటిరేగ, జూన్ 20, మేజర్ న్యూస్:** పూసపాటిరేగ ఉప తాసిల్దార్ గా బోని సంజీవ్ కుమార్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఉపతాహసిల్దార్ రమేష్ బొబ్బిలి ఆర్డిఓ కార్యాలయానికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా బాధ్యతలను స్వీకరించిన సంజీవ్ కుమార్ మాట్లాడుతూ తాసిల్దార్ కు సహకరిస్తూ పారదర్శకంగా పాలనను అందించే విధంగా చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా సంజీవ్ కుమార్ స్పష్టం చేశారు. మండలాన్ని జిల్లాలో ఉత్తమ రెవిన్యూ మండలంగా తీర్చిదిద్దే విధంగా తన వంతు కృషి చేయునున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం చేయాలి: కలెక్టర్ అంబేద్కర్



**బొబ్బిలి, జూన్ 20: మేజర్ న్యూస్:** విశాఖలో శనివారం జరగబోయే యోగాంధ్ర కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ బి ఆర్ అంబేద్కర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా మండలస్థాయి అధికారులు తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ లో జరుగనున్న యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు మండల స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పి. రవికుమార్, అదనపు ఎంపిడిఓ అల్లు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు

## యోగాతో ఆరోగ్యం పదిలం




**చీపురుపల్లి జూన్ 20 మేజర్ న్యూస్:** యోగాతో ఆరోగ్యం పదిలంగా ఉంటుం దని మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బి వి గోవిందరాజులు అన్నారు. స్థానిక బాలికల వసతి గృహం లో శుక్రవారం మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బి వి గోవిందరాజులు ఆధ్వర్యంలో యోగా, సూర్య నమస్కారాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బి వి గోవిందరాజులు మాట్లాడుతూ భావి భారత భవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి ఉందని, అందులోనూ మహిళా విద్యార్థులు ముందుకొస్తే ఒక కుటుంబం, ఒక వీధి, ఒక గ్రామం ఇలా మొత్తం వ్యవస్థను మార్చగల సామర్థ్యం మహిళలకు మాత్రమే ఉందని ఉద్ఘాటించారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా జీవితంలో ఒక 'గేమ్ ఛేంజర్'ను ఏర్పాటు చేసుకోవచ్చని ఆయన పిలుపునిచ్చారు. ఈ క్షణం నుంచే యోగాను మన జీవితంలో భాగంగా చేసుకోవాలని నిర్ణయించుకుంటూ విద్యార్థినులందరితో వాగ్దానం చేయించారు. అనంతరం సూర్య నమస్కారాలు చేయించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ చీపురుపల్లి అసెంబ్లీ కో-కన్వీనర్ మన్నెపురి శ్రీను, నవభారత్ ఫౌండేషన్ సభ్యులు మెట్టపల్లి హరి, హాస్టల్ వార్డెన్ పాల్గొన్నారు.




## రైతులకు విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శంకర్



**శ్రీకాకుళం, జూన్ 20, మేజర్‌న్యూస్:** 2025 - 26 ఖరీఫ్ సీజన్ కి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ వారు ఏరువాక పౌర్ణమి తరువాత రైతులకు అతి ముఖ్యమైన కార్యక్రమం విత్తనాలు నాటడం ఈ సందర్భంగా రూరల్ మండలం ఒప్పంగి గ్రామంలో శాసనసభ్యులు గొండు శంకర్ రైతులందరికీ రాయితీపై వరి విత్తనాలు మరియు వ్యవసాయ పరికరాలు పంపిణీ 50% సబ్సిడీపై పశువుల దానాను పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికాఅధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు...

## అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులుకు జీతాలు పెంచాలి

### ఎమ్మెల్యే శిరీషను కోరిన సంఘనాయకులు



**పలాస, జూన్ 20, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచాలని ఆయా సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు పలాస లో గల ఎమ్మెల్యే కార్యాలయంలో రాష్ట్ర సంఘం పిలుపుమేరకు చేపడుతున్న సమ్మెలో బాగంగా వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే గౌతు శిరీషకు అందజేశారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అవుట్ సోర్సింగ్ లో ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నామన్నారు.పని వత్తిడి పెరుగుతున్నా జీతాలు పెంచడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రభుత్వ పధకాలు తమకు వర్తింపజేయడం లేదని,మాకు జీతాలు అంతంత మాత్రం కావడం,పధకాలుకు నోచుకోక రెండింట చెడ్డ రేవడిలా తయారయ్యామన్నారు.దీనిపై ఎమ్మెల్యే శిరీష స్పందిస్తూ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి ఉద్యోగులకు న్యాయం చేసేలా చూస్తామని హామి ఇచ్చారు.వినతిపత్రం ఇచ్చిన వారిలో కామేశ్వరరావు,సత్యన్నారాయణ,సురేష్, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు:లు కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న "యోగా" అక్షర రూపం..



**నరసన్నపేట, జూన్ 20, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు యోగాడే సందర్భంగా నిర్వహించిన "యోగా" అక్షర రూప ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయురాలు ఒకులా రత్నమాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు యోగ ఆసనాలు వేయించారు. అనంతరము యోగ విశిష్టతను వివరిస్తూ శనివారం జరిగే యోగా డే ఉత్సవాలలో విద్యార్థులు అందరూ తప్పనిసరిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే లక్ష్మణరావు, కేశవరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 86 రోజుల కొత్తమ్మతల్లి ఆధాయం రూ.5.59 లక్షలు



**కోటబొమ్మాళి, జూన్ 20, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో గల ధర్మహుండీలు 86 రోజులకుగాను లెక్కించగా రూ. 5,59,597లు ఆదాయం వచ్చిందని కొత్తమ్మతల్లి ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాకిష్ణ శుక్రవారం తెలిపారు. శ్రీకాకుళం దేవాదాయశాఖ సీనియర్ అసిస్టెంట్ జి.వి.బి.ఎస్. రవికుమార్ ఆద్వర్యంలో ఈ హుండీల లెక్కింపు నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ సిబ్బంది, యూనియన్‌బ్యాంక్ సిబ్బంది, స్థానిక పోలీసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం



**కోటబొమ్మాళి, జూన్ 20, మేజర్‌న్యూస్:** దేశ వ్యాప్తంగా క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతుందని మండలం కొత్తపల్లి పి. హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ వరుణ్ తెలిపారు. శుక్రవారం మండలం దంత ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ పరిధిలోనీ సరియాపల్లి గ్రామంలో క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా క్షయ వ్యాధి లక్షణాలు మరియు వ్యాధి సోకిన తర్వాత వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుని నిర్దేశించిన మందులను వాడాలని అలా వాడటం వలన వ్యాధి తీవ్రతతో పాటు వ్యాప్తిని కూడా అరికట్టవచ్చని అయన అన్నారు. క్షయ వ్యాధిని నిర్మూలించడానికి ఆరోగ్య శాఖ ప్రత్యేకమైన దృష్టి సారించిందని, అందుకు అవసరమైన చర్యలు చేపడుతుందని, ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పి.హెచ్. సి. సూపర్వైజర్లు , టి.బి. సూపర్వైజర్ మరియు దంత ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిబ్బంది సి.హెచ్.ఓ., హెల్త్ అసిస్టెంట్, ఏ.ఎన్.ఎం, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భద్రత లేని బడి ప్రయాణం...!

- మా బాధ్యత కాదంటున్న నిర్వాహకులు.
- ట్రాఫిక్ ని గాలికి వదిలేసిన పోలీసులు.
- ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?
- ప్రశ్నిస్తున్న పట్టణ ప్రజలు..



**నరసన్నపేట, జూన్ 20, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలకు విద్యార్థుల తరలిస్తున్న విధానాన్ని చూసి పట్టణ ప్రజలు ప్రయాణికులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. కనీస భద్రత పాటించకుండా 20 మంది వరకు విద్యార్థులను మూడు చక్రాల ఆటోలో తరలించడం ఆందోళనకు గురి చేసే విషయమే, అయితే విద్యాశాఖ అధికారులకు గానీ, పోలీస్ అధికారులకు గానీ, పాఠశాల యాజమాన్యానికి గాని ఇది పట్టని విషయమైపోయింది. కనీస భద్రత పాటించని ఆ విద్యా సంస్థలను అధికారులు హెచ్చరించకపోవడంతో నిర్లక్ష్య భావనతో యాజమాన్యం, నిర్వాహకులు ఉన్నారు. అపహేలన చేసి మాట్లాడుతున్నారు. జరగకూడని ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరనేది ఊహించరాని ప్రశ్న. విద్యార్థులు ఎలా వస్తే మాకేంటి? ఎటువంటి ప్రమాదం జరిగిన మా బాధ్యత ఎలా అవుతుంది? అని నిర్వహకులు కొంతమంది దగ్గర వ్యాఖ్యానించడం వారు ఎంతటి నిర్లక్ష్య భావనతో ఉన్నారో అధికారులు తల్లిదండ్రులు గమనించాలి. కనీస భద్రత లేకుండా ఇటువంటి ప్రయాణాలు ఎంతవరకు శ్రేయస్కరమో విజ్ఞులైన అధికారులు ఆలోచించి చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

**రోడ్డు భద్రత గాలికి వదిలేసారు ::** నరసన్నపేట పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ ఎంత చక్కగా పనిచేస్తుందో ఈ ఆటో ప్రయాణమే ఉదాహరణ. గతంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం నిరంతరము రక్షక్ వాహనం తిరిగేది. రోడ్డుపైకి వచ్చే వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ప్రయాణాలు కొనసాగించేవారు. నేడు పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది ఉదయం సాయంత్రం సమయాలలో పట్టణ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది. అధికారులు స్పందించి కనీస నియమాలు పాటించని వాహన దారులను గుర్తించి చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## యోగతో సంపూర్ణ ఆరోగ్యం



**ఆమదాలవలస, జూన్ 20, మేజర్‌న్యూస్:** మానవుని జీవితంలో యోగ దినచర్య కావాలని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా ఆమదాలవలస పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ప్రధాన రహదారిపై శుక్రవారం మాక్ యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతో దోహదపడే యోగ ప్రతిరోజు చేయటం ఎంతో శ్రేయస్కరమన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను కూడా భారత ప్రధానమంత్రి విశాఖపట్నంలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రభుత్వం విశేష కృషి కనబరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీతా విద్యాసాగర్, నారాయణపురం ప్రాజెక్ట్ చైర్మన్ సనపల ఢిల్లీశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకులు మొదలవలస రమేష్,డాక్టర్ చాపర సుధాకర్, బోర గోవిందరావు, మున్సిపల్ కమిషనర్ పి. బాలాజీ ప్రసాద్, అన్ని శాఖల ఉద్యోగులు, టిడిపి,బిజెపి,జనసేన కార్యకర్తలు, నాయకులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశాఖపట్నం జిల్లా వైస్సార్సీపీ కార్యాలయంలో యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ..



**అక్కయ్యపాలెం, జూన్ 20, మేజర్‌న్యూస్:** జాతీయ పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఈ నెల 23వ తేదీన జరిగే "యువత పోరు పోస్టర్" ఆవిష్కరణ కార్యక్రమం ఈరోజు విశాఖపట్నం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఆధ్వర్యంలో విశాఖ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఉరుకూటి చందు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, సమన్వయ కర్తలు వాసుపల్లి గణేష్ కుమార్ , తిప్పల దేవన్ రెడ్డి , మొల్లి అప్పారావు , మాజీ శాసన సభ్యులు తైనాల విజయ కుమార్, చింతలపూడి వెంకట రామయ్య , పార్టీ కార్యాలయం లో పర్యవేక్షకులు రవి రెడ్డి , రాష్ట్ర అనుబంధ అధ్యక్షులు పెర్ల విజయచంద్ర, పార్టీ ముఖ్య నాయుకులు జహీర్ అహ్మద్, సతీష్ వర్మ , ఐ.హెచ్.ఫరూక్ , ద్రోణంరాజు శ్రీ వత్సవ , జిల్లా అనుబంధ అధ్యక్షులు పెడాడ రమణి కుమారి, సనపల రవీంద్ర భరత్, శివ రామకృష్ణ, సకలభక్తుల ప్రసాదరావు, కర్రి రామి రెడ్డి, దేవరకొండ మార్కెండేయులు, పిలా ప్రేమ కిరణ్ , దిలీప్ , మారుతి ప్రసాద్ , బాజీ నాయుడు , వడ్డాది దిలీప్ , ఫ్లోర్ లిడార్ బాణాల శ్రీనివాస్ , కార్పొరేట్లు కటారి అనిల్ కుమార్ రాజు , అల్లు శంకర్ రావు , రెయ్యి వెంకట రమణ , బి.పిఎన్ కుమార్ జైన్ , రాష్ట్ర జిల్లా పార్టీ మరియు అనుబంధ కమిటి సభ్యులు కెవి బాబు , ఏమంది సత్యనారాయణ , మువ్వల సంతోష్ , అనిల్ శర్మ , అల్లంపల్లి రాజ బాబు , సాగర్ , కిరణ్ రాజు , పల్లా దుర్గారావు, డా.మంచా నాగ మల్లీశ్వరి, నీలి రవి , బొండా శ్రీను , అప్పన్న , బెందళం పద్మావతి, శ్రీ దేవి వర్మ , కొట్యడ సూర్య, జగదిష్ , చందన్ సాయి కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ గాజువాక జోన్ నూతన కమిటీ ఎన్నిక



**ఉక్కు నగరం, గాజువాక, జూన్ 20, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గాజువాక జోన్ నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం జరిగింది. యూనియన్ గౌరవ అధ్యక్షులుగా ఎం. రాంబాబు, నక్క నాగరాజు, అధ్యక్షులుగా, నడిపల్లి రాజు ఉపాధ్యక్షులు గా, గొలగాని అప్పారావు ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. బత్తిన మీనాక్షి సహాయ కార్యదర్శిగా గొల్ల రామ కోశాధికారి గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన మహాసభలో జూలై 9వ తేది దేశ వ్యాప్త సమ్మె, 2025 - 2026 సిఐటియు ఆల్ ఇండియా మహాసభ లు జయప్రదం చేయాలని తీర్మానించారు. ఇంజనీరింగ్ వాటర్ సప్లై కార్మికులకు స్కిల్డ్, సెమి స్కిల్డ్ వేతనాలు 36 జీవో ప్రకారం 21000/- %డ% 24500/- చెల్లించాలి, కాంట్రాక్ట్ / ఔట్ సోర్సింగ్ ఆప్కాస్ వర్కర్స్ కు తల్లికి వందనం, సూపర్ సిక్స్, సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలి, డెత్, లేదా రిటైర్మెంట్ కార్మికుల పోస్టు భర్తీ చేయాలి, గత సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలి అని అన్నారు. ఈ తీర్మానాలు బలపరుస్తూ సభ్యులు ఆమోదం చేశారు. నూతన కమిటీ సభ్యులు నిజాయితీగా కార్మికుల శ్రేయస్సు కోసం కృషి చెయ్యాలని నిర్ణయించారు. పి. వెంకటరెడ్డి, ఉరుకూటి రాజు, టి.నూక రాజు, ఏ. నూకేశ్వరరావు, కే. కిరీటం, బంగారు నాయుడు, తదితరులు హాజరయ్యారు.

## మీకోసం పేరుతో బజాజ్ అలియంజ్ నూతన హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ విడుదల

BAJAJ Allianz
Caringly yours

**విశాఖపట్నం, జూన్ 20, మేజర్‌న్యూస్:** భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థలలో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఆంధ్రప్రదేశ్ నివాసుల నిర్దిష్ట ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి శ్రద్ధతో రూపొందించబడిన 'మీ కోసం' అనే ఒక సరికొత్త హెల్త్ ఇన్సూరెన్స్ ప్రోడక్ట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్టు బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ప్రతినిధి డాక్టర్ తపన్ సింఘేల్ తెలిపారు. 'మీ కోసం' అనేది కేవలం ఒక హెల్త్ ప్లాన్ మాత్రమే కాదని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ప్రత్యేక వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడిన కవరేజ్‌తో నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను రాష్ట్ర ప్రజలకు అందుబాటులో తీసుకురావడానికి చూపే నిబద్ధత అన్నారు. ప్రాంతాల వారీగా ఆరోగ్య సంరక్షణ సవాళ్లు, ఖర్చులు మరియు అందుబాటులో ఉండే చికిత్స మారుతుంటాయి అని అర్థం చేసుకున్న బజాజ్ అలియంజ్, అందరికీ ఒకే రకమైన పరిష్కారం అందించడానికి బదులుగా వ్యక్తిగతీకరించిన కవరేజ్ అందించడానికి 'మీ కోసం' ను రూపొందించిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ఆసుపత్రి మౌలిక సదుపాయాలు మరియు ధరలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో నివసించే ప్రజలు తమకు అవసరమైన రక్షణను పొందే విధంగా ఈ ప్లాన్ ప్రత్యేకంగా వారి కోసం రూపొందించబడిందని చెప్పారు. తక్కువ ధరలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా రూపొందించబడిన 'మీ కోసం' ఆంధ్ర ప్రదేశ్ ప్రజల కోసం ప్రత్యేకంగా కస్టమైజ్ చేయబడిన ప్రీమియంలతో విస్తృతమైన కవరేజ్ అందిస్తుంది. పాలసీ వ్యక్తిగత మరియు ఫ్లోటర్ వేరియంట్లలో అందుబాటులో ఉందని, ఈ కారణంగా ఇది వ్యక్తులకు మరియు కుటుంబాలకు ఒక అనుకూలమైన పరిష్కారంగా నిలుస్తుందన్నారు. రూ.5 లక్షల నుండి రూ.20 లక్షల వరకు ఉండే ఫ్లెక్సిబుల్ ఇన్సూరెన్స్ మొత్తం ఎంపికలతో, యువ ప్రొఫెషనల్స్ నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ వారి ప్రత్యేక హెల్త్‌కేర్ అవసరాలకు తగిన కవరేజ్ ఎంపికను 'మీ కోసం' అందిస్తుందని తెలిపారు.

## ఆహార భద్రతపై ట్రాపికల్ అగ్రో నూతన ప్రచార కార్యక్రమం

**విశాఖపట్నం, జూన్ 20, మేజర్‌న్యూస్:** ఇండియాలోని ప్రముఖ పంట రక్షణ మరియు మొక్కల పోషక పదార్థాల రంగాలలో ముందున్న ట్రాపికల్ అగ్రోసిస్టమ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, ఆహార భద్రత మరియు విషరహిత ఆహారం విషయంలో తన నిబద్ధతను సవాల్ కాల్ కా హై అనే తాజా ప్రచారంతో మరింత బలోపేతం చేస్తుంది. ఈ జాతీయ స్థాయి ప్రచారం, పర్యావరణానికి అనుకూలమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్వహించబడుతోంది. వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా దీర్ఘకాలిక ఆహార భద్రత సాధించడానికి రైతులను ప్రేరేపించడం మరియు వినియోగదారులను బాధ్యతాయుతమైన ఆహార ఎంపికల వైపు మలచడం లక్ష్యంగా ఉంది. "ప్రశ్న ఈ రోజు గురించే కాదు, రేపటి గురించీ" అనే కేంద్ర సందేశంతో, ఈ ప్రచారం మట్టి ఆరోగ్యం, పర్యావరణ సమతుల్యతను కాపాడటం, భవిష్యత్తు ఆహార వ్యవస్థలను భద్రపరచడం వంటి అంశాలపై దృష్టిపెడుతుంది. రైతులు మరియు వినియోగదారులు కలిసి బాధ్యత వహించాల్సిన అవసరాన్ని ఇది తెలియజేస్తోంది. ఎందుకంటే సుస్థిరత అన్నది ఆహార సరఫరా గొలుసు మీద ఆధారపడి ఉంటుంది. జెనీవా ఎన్విరాన్‌మెంట్ నెట్‌వర్క్ ప్రకారం, అసంవిధానబద్ధమైన వ్యవసాయ విస్తరణ వలన మట్టి నిర్జీవత, రసాయనాల అధిక వినియోగం వల్ల నీటి కాలుష్యం, గ్రీన్‌హౌస్ వాయువుల కాలుష్యం వంటి తీవ్రమైన సమస్యలు తలెత్తుతున్నాయి 2030 నాటికి ప్రపంచ జనాభా పెరిగే నేపథ్యంలో అదనంగా రెండు బిలియన్ల ప్రజలకు ఆహారం సరఫరా చేయాల్సిన అవసరం ఉంటుంది. అందువల్ల, ప్రకృతిసంపదను సంరక్షించడం అత్యంత అవసరమైంది. 1969లో స్థాపించబడిన ట్రాపికల్ అగ్రో, వందేళ్ల చరిత్ర కలిగిన ఝువేర్ గ్రూప్‌లో భాగంగా, భారతదేశంలో వేగంగా ఎదుగుతున్న అగ్రి-ఇన్పుట్ సంస్థలలో ఒకటిగా నిలిచింది. సుమారు 200 మిలియన్ డాలర్ల వార్షిక టర్నోవర్‌తో ఈ వ్యవసాయ సంస్థ, రసాయన, జీవజన్య, సేంద్రీయ పరిష్కారాలను అందిస్తూ, వ్యవసాయ రంగంలో టాప్ 2 భారతీయ బ్రాండ్‌లలో ఒకటిగా ఉంది.

## లోకేష్‌కు స్వాగతం పలికిన నగర మేయర్ పీలా



**విశాఖపట్నం, జూన్ 20, మేజర్‌న్యూస్:** జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖ నగరానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు విశాఖ విమానాశ్రయంలో స్వాగతం పలికిన నగర మేయర్ పీలా శ్రీనివాసరావు.

## యోగాంధ్రకు విశ్వబ్రాహ్మణులు తరలిరావాలి



**విశాఖపట్నం, జూన్ 20, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా, గిన్నిస్ బుక్ ఆఫ్ ద రికార్డు లక్ష్యంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగ డే కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ, స్వర్ణకార సోదరులు హాజకావాలని స్వర్ణకార సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పక్కి కొండబాబు పిలుపునిచ్చారు. 5 లక్షల మందితో గిన్నిస్ బుక్ ఆఫ్ ద రికార్డు సాధించడమే లక్ష్యంగా విశాఖ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ స్థాయికి చాటి చెప్పే విధంగా యోగాంధ్రా కార్యక్రమం నిర్వహించడం గర్వకారణం అన్నారు. ఈ వేడుకలకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పాటు వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు.ఇటువంటి బృహత్తర కార్యక్రమంలో యావత్ విశ్వబ్రాహ్మణులు, స్వర్ణకారులు పాల్గొని విజయవంతం చేయాలని పక్కి కొండబాబు కోరారు.

## విశాఖ సీఐఐ సదస్సులో పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి




**విశాఖపట్నం, జూన్ 20, మేజర్‌న్యూస్:** విశాఖలో భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఆధ్వర్యంలో పోర్టులు, లాజిస్టిక్స్ పై నిర్వహించిన సదస్సు శుక్రవారం ఓ హెూటల్ లో జరిగింది. ఈ సదస్సు కు రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ద ఈస్ట్ కోస్ట్ లాజిస్టిక్స్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్", భారత లాజిస్టిక్స్ కేపిటల్ గా తూర్పు కోస్తా తీర ప్రాంతం - ఆంధ్రప్రదేశ్ నిర్మాణం) పేరిట విశాఖలోని నోవాటెల్ లో ఈ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడుదారులు, సీఐఐ ప్రతినిధులు, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య తదితరులు పాల్గొన్నారు.

# అద్భుత యోగా ఘట్టానికి సాగర తీరం ముస్తాబు





- **నేడు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు**
- **గిన్నీస్ రికార్డు లక్ష్యంగా లక్షలాది మందితో యోగాభ్యాసన**
- **విశాఖ చేరుకున్న ప్రధాని మోదీ, సీఎం, డిప్యూటీ సీఎం, కేంద్ర, రాష్ట్ర ప్రముఖులు**

**విశాఖపట్నం, జూన్ 20, మేజర్‌న్యూస్ :** శరీరం, ఆత్మల కలయిక యోగా. దేహాన్ని చైతన్యపరిచి, మనసుకు ఉత్తేజాన్ని కల్గించేది యోగా. సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే ఈ ప్రాచీన విద్య పరమావధి. ఈ అపూర్వ యోగ విద్యను సామాన్యుల దరికి చేర్చడం ద్వారా ప్రజలందరినీ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మహా ప్రదర్శనకు సాగర నగరం సిద్ధమయ్యింది. రాష్ట్రంలో మే 21న యోగాంధ్ర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సామాన్యుల చెంతకు దరిచేర్చడమే లక్ష్యంగా నెల రోజులపాటు వివిధ వర్గాల ప్రజల భాగస్వామ్యంతో యోగా శిక్షణ పూర్తయ్యింది. యోగాంధ్ర చివరిరోజు కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ప్రదేశాల్లో యోగా ప్రదర్శన జరుగుతుంది. దీనిలో భాగంగా విశాఖపట్నం సముద్ర తీరంలో గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా సుమారు 5 లక్షలమందితో శనివారం యోగా ప్రదర్శన నిర్వహించేందుకు ప్రభుత్వం యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ మెగా కార్యక్రమంలో మన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రముఖులు, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి తరలివచ్చే జనమంతా భాగస్వాములు కానున్నారు.

### ప్రదర్శనకు భారీ ఏర్పాట్లు

విశాఖ సముద్ర తీరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు చేశారు. బీచ్‌రోడ్డులోని కాళీమాత ఆలయం నుంచి భీమునిపట్టణం వరకు మొత్తం 26 కిలోమీటర్ల మేర యోగాభ్యాస ప్రదర్శనను నిర్వహిస్తారు. దీనికోసం మొత్తం 326 కంపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేశారు. ఒక్కో కంపార్ట్‌మెంట్‌కు గెజిటెడ్ స్థాయి అధికారిని ఇన్‌ఛార్జిగా నియమించారు. ప్రతీ కంపార్ట్‌మెంట్లో యోగా శిక్షకులు, ముగ్గురు ప్రదర్శకులు, పదిమంది వాలంటీర్లు, ఒక ఏఎన్ఎం, ఆశా వర్కర్, పోలీసు అధికారి, గిన్నీస్ రికార్డు నమోదు కోసం కంపార్ట్‌మెంట్‌కు 10 మంది చొప్పున మొత్తం 4,600 మంది ప్రతినిధులు, ఫుడ్ ఇన్‌ఛార్జి ఒకరు, ఇద్దరు సూపర్‌వైజర్లు, పారిశుధ్య పర్యవేక్షకులు, నలుగురు పారిశుధ్య పనివారు ఉంటారు. యోగా ప్రదర్శకులు 1,438 మంది, శిక్షకులు 907 మంది ఈ కంపార్ట్‌మెంట్లలో సిద్ధంగా ఉంటారు. మొత్తం 4,280 మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. ముందుజాగ్రత్త చర్యగా 35 మంది పాములు పట్టేవారితో పాటు పెద్ద సంఖ్యలో గజ ఈతగాళ్లను సిద్ధం చేశారు. పర్యవేక్షణకు డిప్యూటీ కలెక్టర్లతో పాటు, అఖిల భారత అధికారులు సైతం బాధ్యత తీసుకున్నారు. ప్రతీ కంపార్ట్‌మెంట్‌లో తాగునీరు, 100 మందికి ఒకటి చొప్పున మరుగుదొడ్లు, స్ట్రెచర్, ఫస్ట్ ఎయిడ్ కిట్, స్నాక్స్ బాక్సులు సిద్ధంగా ఉంటాయి. ప్రదర్శనలో పాల్గొనే ప్రతీ ఒక్కరికీ యోగా మేట్, టి షర్ట్ పంపిణీ చేస్తారు. యోగా ప్రదర్శన అనంతరం సాధనకులు వీటిని తీసుకువెళ్లిపోవచ్చు. కంపార్ట్‌మెంట్లో ప్రవేశించడానికి, బయటకు వెళ్లేందుకు వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేశారు. అందరికీ కనిపించే విధంగా ఎల్ఈడి స్క్రీన్లు, సౌండ్ సిస్టమ్ కూడా ఏర్పాటు చేశారు. కొన్ని ప్రదేశాల్లో విష పురుగులు చేరకుండా మూడుసార్లు క్రిమిసంహారక మందులను పిచికారీ చేసి, కంపార్ట్‌మెంట్లను సిద్ధం చేశారు. అవసరమైన అత్యవసర మందులు, 104 వాహనాలతో పాటు ప్రతీ ఐదు కిలోమీటర్లకు ఒక 5 పడకల ఆసుపత్రిని సిద్ధం చేశారు. మొత్తం 326 వైఫై పాయింట్స్, 335 ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు. అధికారులను, ప్రజలను వేదికల వద్దకు తరలించడానికి మొత్తం 9,995 వాహనాలను వినియోగిస్తున్నారు. వీటిలో 7,295 బస్సులు, 2,500 ఆటోలు, 200 మేక్సీ క్యాబ్‌లు ఉన్నాయి. మొత్తం 75 పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశారు. అభ్యాసకులను ఏ కంపార్ట్‌మెంట్ వద్ద దించారో, అక్కడే వారిని తిరిగి వాహనంలోకి ఎక్కించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రతీ కంపార్ట్‌మెంట్‌కు బస్సులను సైతం మ్యాపింగ్ చేశారు. మొత్తం 10,000 మంది పోలీసులు అధికారులు, సిబ్బంది బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారు.

### 18 క్రీడా మైదానాల్లో ప్రదర్శనలు

మొత్తం 26 కిలోమీటర్ల సాగర తీరంతో పాటుగా మరో 18 క్రీడా మైదానాల్లో కూడా యోగా ప్రదర్శనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఏయూ మైదానం, చినగదిలి గోల్ఫ్ క్లబ్, పిఎం పాలెం క్రికెట్ స్టేడియం, కొమ్మాది స్టేడియం, ఫోర్ట్ స్టేడియం, రైల్వే ఎగ్జిబిషన్ గ్రౌండ్, స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం తదితర 18 క్రీడా మైదానాలు, మరో 30 అదనపు ప్రాంతాల్లో కూడా యోగా ప్రదర్శనలు నిర్వహిస్తారు.

### ప్రధాని పర్యటన వివరాలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రమే నగరానికి చేరుకుంటారు. శనివారం ఉదయం 6.25కి ఆర్కే బీచ్‌లోని ప్రధాన వేదిక వద్దకు వస్తారు. 6.30 నుంచి 7.45 వరకు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. ప్రధానితో పాటు కేంద్ర ఆయుష్ శాఖామంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇంకా ఇతర కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు, నేవీ, కోస్ట్ గార్డ్, యోగా అసోసియేషన్ ప్రతినిధులు, ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొంటారు.

## యోగా దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి: మంత్రి నారాయణ



**విశాఖపట్నం, జూన్ 20, మేజర్ న్యూస్:** విశాఖ వేదికగా యోగాంధ్ర కార్యక్రమాలలో భాగంగా జూన్ 21 శనివారము ఉదయం విశాఖ బీచ్ ప్రాంతము లలో నిర్వహిస్తున్న 11వ అంతర్జాతీయ దినోత్సవ కార్యక్రమం ఏర్పాట్లలో ప్రజలకు కల్పించే వసతులు, మౌలిక సదుపాయాలు పూర్తయ్యాయని పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టిజి భరత్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్.సురేష్ కుమార్, కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ పి. సంపత్ కుమార్ , జీవీఎంసీ కమిషనర్ కేతన్ గర్గ్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర లతో కలసి విశాఖ ఆర్కే బీచ్ యోగ ప్రధాన వేదిక నుండి జీవీఎంసీ ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ వరకు యోగ దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లను , యోగా క్రియల కంపార్ట్మెంట్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ శాఖ మంత్రి మాట్లాడుతూ ఆర్కే బీచ్ నుండి భీమిలి బీచ్ వరకు 26 కిలోమీటర్ల పొడవునా, పరిసర ప్రాంతాల్లో యోగ క్రియల కొరకు ప్రజల కోసం ఏర్పాటుచేసిన మొత్తం 326 కంపార్ట్మెంట్లలో అన్ని వసతులతో కూడిన సదుపాయాలను పూర్తి చేసామని తెలిపారు. అలాగే ప్రజల సౌకర్యార్థమై అవసరమగు తాగునీరు సమృద్ధిగా ఏర్పాటు చేయాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా పారిశుద్ధ్య కార్మికులచే తొలగించే ఏర్పాట్లు చేయాలని, ఏర్పాటుచేసిన కంటైనర్ మరుగుదొడ్లను స్వయంగా పరిశీలించి మరుగుదొడ్లలో నిరంతరం నీటి సదుపాయం ఉండేలా చర్యలు చేపట్టాలని , ఏర్పాటుచేసిన విద్యుత్ దీపారాలంకరణలో అంతరాయం కలుగకుండా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు కేంద్ర ,రాష్ట్ర మంత్రులు ,ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు , అధిక సంఖ్యలో ప్రజలు యోగాక్రియలో స్వయంగా పాల్గొంటున్నందున పూర్తిచేసిన ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని జీవీఎంసీ కమిషనర్ కు మంత్రి సూచించారు. యోగాంధ్ర లక్ష్యంగా విశాఖ లో జరుగుచున్న ఈ కార్యక్రమానికి దాదాపు 5 లక్షల మంది ప్రజలు యోగ క్రియలలో పాల్గొంటున్నారని ఇది ప్రజాప్రతినిధులు ,అధికారులు, ప్రజల భాగస్వామ్య సహకారంతోనే విజయవంతం అవుతుందని తెలిపారు. యోగాంధ్ర లక్ష్యంగా విశాఖ చరిత్రను గిన్నిస్ బుక్ లో స్థానం సాధన దిశగా 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలను విశాఖలో నిర్వహించడం జరుగుతున్నందున ఈ కార్యక్రమం జయప్రదం చేసేటట్లు అధికారులు అవసరమగు చర్యలు చేపట్టాలన్నారు . తదుపరి షిప్పులు పై యోగా క్రియలు కొరకు సముద్ర తీరానికి చేరుకున్న షిప్ లను మంత్రి తిలకించారు కార్యక్రమంలో జీవీఎంసీ ప్రజా ఆరోగ్యపు అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 1.50 లక్షల ప్రదేశాల్లో యోగా ప్రదర్శన

**విశాఖపట్నం, జూన్ 20, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని సుమా రు లక్షా 50వేల ప్రదేశాల్లో శని వారం యోగా ప్రదర్శనలు నిర్వహించేందుకు ఏర్పాటు చేశా మని యోగాంధ్ర నోడల్ అధికారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబు చెప్పారు. ఆయన శుక్రవారం మీడియాతో మాట్లా డుతూ, విశాఖపట్నంలోని అంతర్జా తీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు యోగా ప్రదర్శనలో పాల్గొంటారని, అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా లక్షన్నర ప్రదేశాల్లో కూడా ప్రదర్శనలు జరుగుతాయని వివరించారు. ఇదొక సరికొత్త రికార్డు అని ఆయన పేర్కొన్నారు. సముద్రతీరంలో జరిగే యోగా దినోత్సవ వేడుకలకు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేశామని తెలిపారు. సుమారు పదివేల వాహనాల్లో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి ఈ ప్రదర్శనలో భాగస్వాములు కానున్నారన్నారు. ఇప్పటి వరకు సూరత్‌లో జరిగిన కార్యక్రమంలో సుమారు లక్షన్నర మంది యోగా ప్రదర్శనలో పాల్గొని రికార్డు సృష్టించారని, దానిని అధిగమించి 3లక్షలకు పైబడి ఈ యోగా ప్రదర్శనలో పాల్గొనేటట్లు ఏర్పాట్లు చేశామని చెప్పారు. అదేవిధంగా ఏయూ గ్రౌండ్‌లో 25వేల మంది విద్యార్థులతో 15 నిమిషాల పాటు సూర్య నమస్కారాలు చేయడం ద్వారా మరో కొత్త రికార్డును సృష్టిస్తున్నామని కృష్ణబాబు తెలిపారు.

# యోగాంధ్ర హాజరు లక్ష్యాన్ని మించాలి

**విశాఖపట్నం, జూన్ 20, మేజర్‌న్యూస్ :** భీమిలి నుంచి లక్ష్యానికి మించి యోగాంధ్రకు జనం తరలి వచ్చేట్టు చూడాలని మంత్రి సవిత, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులు, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. భీమిలి టీడీపీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ ఆరోగ్యం కోసం అందరూ యోగాను జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని అన్నారు. యోగాంధ్రకు 5 లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నప్పటికీ.. ప్రజల స్పందన చూస్తుంటే అంతకు మించి రావచ్చని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో బస్సుల్లో జనసమీకరణ చేసినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఒక్కో బస్సుకు ప్రభుత్వం తరపున ముగ్గురు.. పార్టీ తరపున ముగ్గురు సహాయకులుగా అందుబాటులో ఉంటారని తెలిపారు. భీమిలి నియోజకవర్గం నుంచి 60 వేల మందికి తక్కువ కాకుండా జన సమీకరణ జరగాలన్నారు. నిర్దేశించిన కంపార్ట్ మెంట్లకు తెల్లవారు జామునే చేరుకోవాలని కోరారు. అనంతరం భీమిలి.. చేపలుప్పాడ.. లా కాలేజీ..



తదితర ప్రాంతాల్లో యోగాంధ్ర ఏర్పాట్లను పరిశీలించారు.

## యోగ దినోత్సవానికి

# సర్వం సిద్ధం




- ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలి
- సామాన్యుల చెంతకు దరిచేరడమే యోగాంధ్ర లక్ష్యం
- పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**పార్వతీపురం,జూన్ 20, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ యోగ దినోత్సవంకు సర్వం సిద్ధమని, ప్రజలందరిని భాగస్వాములను చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పిలుపు నిచ్చారు. యోగాంధ్ర కార్యక్రమం ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ జిల్లాలో 5 లక్షల మందితో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నారని, అదేవిధంగా జిల్లాలో 5.40 లక్షల మందితో యోగా చేసేందుకు సన్నాహాలు పూర్తిచేసినట్లు చెప్పారు. విశాఖలో జరగనున్న యోగా స్ఫూర్తితో జిల్లాలో కూడా అదే సమయంలో జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి మండల, గ్రామ / వార్డు సచివాలయ పరిధిలో రిజిస్టర్ కాబడిన మేరకు ప్రజల్ని యోగాలో భాగస్వామ్యం చేయాలని తేల్చిచెప్పారు. నిర్దేశించిన 3,150 ప్రదేశాల్లో నేల చదును చేసి, జంగిల్ క్లియరెన్స్ చేయించి, మ్యాట్స్ తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఏ ఒక్కరూ నేలపై యోగా చేయరాదని, పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికేట్, బాగా యోగ చేసిన వారికి ఎక్స్ లెన్స్ సర్టిఫికేట్లను, కార్యక్రమం ముగిసిన పిదప పంపిణీ చేయాలన్నారు. వేదిక వద్ద ఉదయం 6.00 గం.లకు సంసిద్ధంగా ఉండాలని, ఆ దిశగా మండల ప్రత్యేక అధికారులు బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు. వేదికపై ఫ్లెక్సీ బ్యానర్లు ఉంచాలని, యోగా చేసే సమయంలో అందరూ కనిపించేలా హైక్వాలిటీతో కూడిన ఫోటోలు, వీడియోలతో పాటు అవకాశం మేరకు డ్రోన్లతో విజువల్స్ తీయించాలని ఆదేశించారు. పాల్గొన్న వారందరికీ అల్పాహారం, తాగునీటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమాన్ని మొక్కుబడిగా కాకుండా, అధికారులందరూ సమన్వయంతో పనిచేసి సామాన్యుల చెంతకు యోగా దరిచేరేలా చేయాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కర రావు, ప్రోగ్రాం అధికారి డా. టి.జగన్మోహనరావు,డ్వామా పథక సంచాలకులు కె.రామచంద్రరావు, మునిసిపల్ కమిషనర్ సీహెచ్. వెంకటేశ్వర్లు, ఐటీడిఎ ఏపీడీ ఎ.మురళీధర్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్.కృష్ణవేణి,జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి ఇ.అప్పన్న, సమగ్ర శిక్ష ఏపీసీ ఆర్.తేజేశ్వరరావు, జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏఓ సీహెచ్.రాధా కృష్ణమూర్తి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలల సీఆర్టీలను రెన్యువల్ చేయండి

**గుమ్మలక్ష్మీపురం, జూన్ 20 (మేజర్ న్యూస్):** ఐటిడిఏ పరిధిలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయ సీఆర్టీ లను తక్షణమే రెన్యువల్ చేయాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లా సురేష్ డిమాండ్ చేశారు. ఈ విద్యాసంవత్సరం పాఠశాల ప్రారంభంమై పది రోజులు గడుస్తున్నా ఇంతవరకు గిరిజన గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రాథమిక పాఠశాలలను తెరవలేదనీ, దీంతో గిరిజన విద్యార్థులకు బోధనలు లేవని అన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి సీఆర్టీలను రెన్యువల్ చేసి పాఠశాలకు విధుల్లోకి తీసుకొని గిరిజన విద్యా అభివృద్ధి తోడ్పడాలని గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు పల్ల సురేష్ తదితరులు నాయకులు కోరారు.




## ప్రజల కోసం రెవెన్యూ సేవలు అందించాలి: ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 20,(మేజర్ న్యూస్):** రెవెన్యూ ప్రతిష్టను పెంచి, ప్రజల కోసం రెవెన్యూ సేవలు అందించేలా సిబ్బంది కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. ప్రజలు మెచ్చుకునే విధంగా ప్రతి రెవిన్యూ అధికారి, సిబ్బంది ప్రజలకు నిబద్ధతతో కూడిన సేవలు అందించాలని కోరారు. శుక్రవారం రెవిన్యూ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక మండల తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. అన్ని శాఖలలో కల్ల కీలకమైనది రెవిన్యూ శాఖని, రెవెన్యూ శాఖ సేవలు ప్రతి పౌరుడికి అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రెవెన్యూ శాఖ పేరు ప్రతిష్ట పెంచే విధంగా ఉద్యోగులు ప్రజలకు సేవలు అందించాలని ఆమె కోరారు.సమాజంలో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలంటే రెవెన్యూ శాఖలోనే విధులు నిర్వహించాలని అన్నారు. నిరంతరం ప్రజా సేవకే అంకితమై నిబద్ధతతో అంకితభావంతో పనిచేసే యంత్రంగమే రెవిన్యూ శాఖ అని అభివర్ణించారు. ఇటువంటి రెవిన్యూ శాఖలో పనిచేయడం అదృష్టంగా భావించి ప్రతి రెవిన్యూ అధికారి సిబ్బంది ప్రజలకు ఆదర్శవంతమైన సేవలు అందించాలని వారి మన్ననలు పొందాలని అన్నారు.అనంతరం రెవెన్యూ శాఖలో విధులు నిర్వహించిన పలువురు సిబ్బందిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తాసిల్దార్ ఎన్.అప్పారావు, మండల తెదేపా కన్వీనర్ పాడి సుదర్శన్రావు, కురుపం ఏఎంసి చైర్మన్ కే.కళావతి, చెముడుగూడ ఎంపీటీసీ మండంగి రమణ, గుమ్మలక్ష్మీపురం సర్పంచ్ బి. గౌరీ శంకర్రావు, రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఏలు, ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమంగా నాటు సారా కేసులో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 20 (మేజర్ న్యూస్):** జియ్యమ్మ వలస మండలం, చినమెరంగి గ్రామంలో కురుపాం ప్రోవిాబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాసరావు తన సిబ్బందితో కలిసి అక్రమంగా నాటు సారా రవాణా గూర్చి వచ్చిన సమాచారంలో భాగంగా దారి కాపలా చేసి 60 లీటర్ల నాటు సారాయి రవాణా చేస్తున్న చినమేంగికి చెందిన సంభాన విజయ్ కుమార్ ను అదుపులోకి తీసుకొని అతడి వద్దనుండి 60 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని , నాటు సారాయి రవాణాకి ఉపయోగించిన పల్సర్ ద్విచక్ర వాహనం సీజ్ చేసి ఇతడికి నాటు సారా సప్లయ్ చేస్తున్న రాయగడ జిల్లా కెరడ గ్రామానికి చెందిన చీంతాడ చిరంజీవి పై కూడా కేసు నమోదు చేసి ముదాయిని రిమాండ్ నిమిత్తము కోర్టు లో హాజరు పరిచయం అని అన్నారు. ఇతడిపై గతంలో కూడా కేసు నమోదు చేసి బైండోవర్ చేశామని, తదుపరి మండల ఎంచుకోటో మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి అపరాధ రుసుమును కూడా వసూలు చేస్తామని చెప్పారు.ఈ సందర్భంగా సీఐ పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ, గ్రామలలో నాటుసారా తయారీ రవాణా,అమ్మకాలు చేసి ప్రజలు ఆరోగ్యంనికి హాని కలిగిస్తే అటువంటి వారిపై పీ డి చట్టం ప్రయోగిస్తామని హెచ్చరించారు. నవోదయ 2.0 లో భాగంగా గ్రామాలను నాటు సారా లేని గ్రీన్ విలెజ్ గా ప్రకటించ డానికి ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సంహకరించాలని అన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పార్వతీపురంలో మంచినీటి సమస్యను మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, జూన్ 20, మేజర్ న్యూస్ :** పార్వతీపురంలో మంచినీటి సమస్యను రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగులేటి నారాయణ దృష్టికి ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తీసుకెళ్లారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నంలో పర్యటిస్తున్న మంత్రిని కలిసిన ఎమ్మెల్యే పార్వతీపురంలో తాగునీటి సమస్యను వివరించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పట్టణంలో కాలువలు రోడ్ల నిర్మాణం సహా పట్టణాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే ప్రతిపాదనలను సావధానంగా విన్న మంత్రి త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే తో పాటు టిడిపి నాయకులు రాష్ట్ర కొప్పలవెలమ డైరెక్టర్ గొట్టాపు వెంకటనాయుడు పాల్గొన్నారు

## ప్రజల మెచ్చేలా రెవెన్యూ సేవలు అందించాలి




**మక్కువ , జూన్ 20,(మేజర్ న్యూస్) :** రెవెన్యూ ప్రతిష్టను పెంచి, ప్రజలు మెచ్చుకునే విధంగా ప్రతి రెవిన్యూ అధికారి సిబ్బంది ప్రజలకు నిబద్ధతతో కూడిన సేవలు అందించాలని మక్కువ మండల ఇంచార్జ్ తహశీల్దార్ వై హేమంత్ కుమార్ సూచించారు. రెవిన్యూ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం నాడు మక్కువ మండల రెవెన్యూ అధికార సిబ్బంది ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఇంచార్జ్ తాసిశీల్దార్ వై హేమంత్ కుమార్ మాట్లాడుతూ.. అన్ని శాఖలలో కల్ల కీలకమైనది రెవిన్యూ శాఖ. రెవెన్యూ శాఖ సేవలు ప్రతి పౌరుడికి అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రెవెన్యూ శాఖ పేరు ప్రతిష్ట పెంచే విధంగా ఉద్యోగులు ప్రజలకు సేవలు అందించాలని ఆయన కోరారు. సమాజంలో కీలకమైనది రెవిన్యూ శాఖని అన్నివేళలా రెవిన్యూ శాఖ సేవలు ప్రజలకు అవసరమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నిరంతరం ప్రజా సేవకే అంకితమై నిబద్ధతతో అంకితభావంతో పనిచేసే యంత్రంగమే మన రెవిన్యూ శాఖ అని ఆయన అభివర్ణించారు. ఇటువంటి రెవిన్యూ శాఖలో పనిచేయడం అదృష్టంగా భావించి ప్రతి రెవిన్యూ అధికారి సిబ్బంది ప్రజలకు ఆదర్శవంతమైన సేవలు అందించాలని వారి మన్ననలు పొందాలని ఈ సందర్భంగా ఇంచార్జ్ తహసిల్దార్ వై హేమంత్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కొన్ని శ్రీనివాసరావు తో పాటు పలువురు అధికార సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594


## రెవెన్యూ డే సందర్భంగా రిటైర్డ్ వీఆర్వోకు ఘనసన్మానం



**గరుగుబిల్లి, జూన్ 20, మేజర్ న్యూస్:** రెవిన్యూ శాఖలో పని నేర్చు కుంటే మంచి గుర్తింపు ఉంటుందని మండల ఉప తహసిల్దార్ మర్రాపు రాజేంద్ర అన్నారు.మండల తహసి ల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవిన్యూ డే సందర్భంగా గతంలో మండల పరిధిలోని రావుపల్లి గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేసి పదవీ విరమణ పొందిన ముదిలి సత్యన్నారాయణను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఉప తహసిల్దార్ మర్రాపు రాజేంద్రతో పాటు మండల రెవిన్యూ పరిశీలకులు ఎస్ ఎస్ జి ప్రసాదరావు, సీనియర్ సహాయ కులు తామరఖండి రమేష్,గ్రామ రెవెన్యూ అధికారులు మాదలింగి ధనుంజయరావు, తాతా రవి కుమార్,ఉద్దవోలు కరుణాకరరావు, మండంగి గౌరీశంకరరావు, కె రాఘవ రావు,అల్లువాడ బుచ్చిబాబు, రామ క్రిష్ణ ,తదితరులు పదవీ విరమణ చేసిన గ్రామ రెవెన్యూ అధికారి అలజంగి సత్యనారాయణకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఉప తహసిల్దార్ రాజేంద్ర మాట్లాడుతూ ఎన్నికలు, ప్రకృతి వైపరీ త్యాలు,భూసేకరణ, వివిధ రకాల పత్రాలు జారీ,ప్రభుత్వ పథకాల అమలు తదితర వాటికి సంబంధించి ప్రజలకు అందించాల్సిన అన్ని సేవలు రెవెన్యూ శాఖతో ముడిపడి ఉన్నాయన్నారు.సన్మాన గ్రహీత ముదిలి సత్యనారాయణ మాట్లా డుతూ గ్రామ రెవెన్యూ అధికారులు ప్రజల మెచ్చేలా సేవలందిస్తూ రెవి న్యూ శాఖకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.ఈకార్య క్రమంలో గ్రామ సచివాలయ సర్వే యర్ అప్పలస్వామి, వి ఆర్ ఏ లు గంట చిరంజీవి, తదితరులు పాల్గొ న్నారు.

## ఘనంగా రెవెన్యూ డే కార్యక్రమం

### ఉప తహసిల్దార్ రాజేంద్ర ఆధ్వర్యంలో కార్యక్రమం




**గరుగుబిల్లి, జూన్ 20, మేజర్ న్యూస్:** మండల తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ వేడు కలను మండల ఉప తహసిల్దార్ మర్రాపు రాజేంద్ర ఆధ్వర్యంలో రెవిన్యూ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా అందరికీ రెవిన్యూ డే శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం జరిగిన సమా వేశంలో ఉపతహసిల్దార్ రాజేంద్ర మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో పనిచేయడం అనేది గర్వపడాల్సిన విషయమని పేర్కొన్నారు.రెవిన్యూ శాఖ అనేది ఒక వ్యవస్థ అని ఈ మేరకు రెవెన్యూ శాఖలో ఎక్కువ మొత్తంలో నవీకరణ విషయాలు ఉంటాయని పేర్కొన్నారు.రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎప్పటికప్పుడు అప్డేట్ అవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపా రు.మండల రెవెన్యూ పరిశీలకులు ఎస్ ఎస్ జి ప్రసాదరావు మాట్లాడు తూ ఎన్నికలు ప్రకృతి వైపరీత్యాలు ఇలా తదితర అంశాలలో రెవిన్యూ శాఖ ప్రాముఖ్యత ఎంతో ఉందన్నా రు.ఈకార్యక్రమంలో మండల తహ సిల్దార్ కార్యాలయం సీనియర్ సహా యకులు తామరఖండి రమేష్, గ్రామ రెవెన్యూ అధి కారులు మాదిలింగి ధనంజయరావు, తాతా రవికుమార్, ఉద్దవోలు కరుణాకర్, మండంగి గౌరీశంకర్రావు, కె రాఘవరావు, జి బాలబాబు, రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సమస్యలు పరిష్కరించాలి: కుమార్



**పార్వతీపురం, జూన్, 20, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లాలో జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ తీరుపై నిరసన వ్యక్తంచేస్తూ జిల్లాలోని 34 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో (పిఎసిఎస్) విధులు నిర్వహిస్తున్న 102మంది సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం జిల్లా డిసిసిబి కార్యాలయం వద్ద నిరసనను వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఎఐటియుసి పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి ఆర్వీస్ కుమార్, ఉమ్మడి జిల్లాల పిఎసిఎస్ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు ఆర్. సత్యారావు మాట్లాడుతూ జిల్లాలోని పిఎసిఎస్ ఉద్యోగుల జీతాలకు బదులుగా అడ్వాన్సులు ఇవ్వడాన్ని అధికారుల నిరంకుశత్వాన్ని నిరసిస్తున్నామన్నారు. జిల్లాలో 34 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో పిఎసిఎస్ లలో 102మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని, వారికి జీఓ నంబరు 36 ప్రకారం హెచ్ఆర్ పాలసీ వసూలు చేయాలని, 2019 నుంచి 2024 వరకు వేతన సవరణ జరిపి కొత్త జీతాలు నిర్ణయించాలని, ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంచే విధంగా డిఎల్ఎసిలో తీర్మానించాలని, మార్చి 1,2019 తరువాత విధులను నిర్వహిస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పెండింగ్ లో ఉన్న జీతాలను తక్షణమే చెల్లించాలన్నారు. రెగ్యులర్ సిబ్బందిని పిఎసిఎస్ లో ఖాళీగా ఉన్న సిఇఓ పోస్టులకు ఎంపిక చేసి ఖాళీలను సీనియారిటీ ప్రకారం భర్తీ చేయాలన్నారు. ప్రస్తుతం డిసిసిబి సిఇఓ ఇచ్చిన డిఎ సర్క్యులర్ ప్రకారం నేటి వరకు డిఎ అమలు కాలేదని, వెంటనే అమలు చేయాలన్నారు. మన్యం జిల్లాలో పిపిఎసిఎస్ ఉద్యోగులకు అడ్వాన్సు రూపంలో చెల్లించడం చట్టవిరుద్ధమని అందుకే జీతాలు చెల్లించేందుకు తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని, రావాల్సిన వేతన సవరణలు పూర్తి చేసి కొత్తజీతాలు నిర్ణయించాలని డిమాండ్ చేసారు. జిల్లా సహకార సంఘ అధికారి ఉద్యోగుల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తున్నారని, జీతాలను అడ్వాన్సుల కింద చెల్లిస్తున్నారని, రకరకాలుగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగులను వేధిస్తున్నారని ఆయన తీరుకు నిరసనగా శుక్రవారం నుండి ఉద్యోగులు నాన్ కోపరేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. మక్కువ పిఎసిఎస్ లోని ఉద్యోగులకు ఇచ్చిన అడ్వాన్సులకు నోటీసులు ఇస్తున్నారని మండిపడ్డారు. హెచ్ఆర్ పాలసీ పై చర్చించుటకు కమిటీ ప్రతిపాదనలు సహకార శాఖ కమిషనర్ ద్వారా ఆమోదం కోసం వచ్చి ఉన్నాయని సూచనప్రాయంగా తెలిసినది కావున సానుకూల నిర్ణయం వచ్చేలా సహకార సంఘ ఉద్యోగుల హెచ్ఆర్ పాలసీ అమలు కోసం వెంటనే కమిటీ ఏర్పాటు చేసి చర్చలు ప్రారంభించవలసినదిగా కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈవి నాయుడు మాట్లాడుతూ పిఎసిఎస్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకు సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని వారి కోసం అవసరమైతే నిరవధిక దీక్షకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు జి. పాండురంగారావు, సిరిపురపు నారాయణరావు, హరీష్, పి. నాగభూషణరావు, గొర్లి చంటి, అధిక సంఖ్యలో జిల్లాలోని పిఎసిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## డాక్టర్ పద్మావతి ఆకస్మికంగా తనిఖీలు



**పార్వతీపురం, జూన్ 20, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మండలం లో గల బండలుప్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం అడ్డాపుశీల ఆకస్మికంగా జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ కె.వి.ఎస్ పద్మావతి తనిఖీ చేసారు. రికార్డులను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు.గర్భిణీల రిజిస్ట్రేషన్ సక్రమంగా చేయాలని, అబా ఐడి క్రియేట్ చేయాలని అన్నారు.జననీ మిత్ర అప్లికేషన్ ఎలా జరుగుతుందని పరిశీలించారు..తదుపరి కరోనా వ్యాధి పట్ల. అవగాహన ప్రజలకు కల్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పీఎం డీఏ జూగా కార్యక్రమం నిర్వహణ



**కురుపాం, జూన్ 20, మేజర్ న్యూస్ :** కురుపాం మండలంలో గల నీలకంఠాపురం మరియు దండు సూర గ్రామాలలో పీఎం డీఏ జూగా కార్యక్రమం ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ సభలు నిర్వహించడమైనది సభకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు మండల పరిపాలనాధికారి మరియు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాలుగున్నారు. అనంతరం గ్రామ సభలో కుల ధ్రువీకరణ పత్రములు, ఆదాయ ధ్రువీకరణ పత్రములు, మరియు వ్యవసాయం సంబంధించి విత్తనాలు పంపిణీ ఎంపీడీవో ఉమ మహేశ్వరి మరియు అధికారులు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు .

## మండల ఇన్చార్జి ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన సామల



**గరుగుబిల్లి, జూన్ 20, మేజర్ న్యూస్:** బలిజిపేట మండల విద్యా శాఖ అధి కారిగా పనిచేస్తున్న సామల సింహాచలమును మండల ఇన్చార్జి విద్యాశాఖ అధికారిగా ఉన్నతాధికారులు పూర్తి అదనపు బాధ్యతలు అప్పచెప్ప డంతో శుక్రవారం బాధ్య తలు స్వీకరించారు. ఈసందర్భంగా ఇంత వరకు మండల విద్యా శాఖ అధి కారిగా పనిచేసిన దత్తి అప్పల నాయుడుతో పాటు మండల విద్యాశాఖ అధికారి (2)కె కొండల రావు, సి ఆర్ ఎం టి లు బోను రామకృష్ణ, ఎం ఆర్ సి కార్యాలయ సిబ్బంది బంకురు రమణమ్మ,దత్తి శారద, తదితరులు నూతనంగా మండల ఇంచార్జ్ విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సామల సింహాచలంకు పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.అదేవిధంగా నూత నంగా ఎం ఈ ఓ గా బాధ్యతలు స్వీకరించిన సామల సింహాచలం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లిని మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ఎంఈఓ సింహాచలం మాట్లాడుతూ స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల సహకారంతో మండలంలో విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.అదేవిధంగా శనివారం జరిగే యోగాంధ్ర కార్య క్రమంను మండలంలో గల అన్ని పాఠశాలల్లో నిర్వహించి ఇందుకు సంబంధించిన ఫోటోలను అప్లోడ్ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.


## యోగా దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి



**గరుగుబిల్లి, జూన్ 20, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో శనివారం నిర్వ హించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు.మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి అధికారు లతో సమీక్ష సమావేశమును నిర్వ హించారు.ఈసందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో యోగా కార్యక్రమమును మండల స్థాయి అధికారులతో పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుంద న్నారు.యోగా కార్యక్రమానికి సంబంధించి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అధికారులు ఉదయం 6 గంటలకు చేరుకోవాల్సి ఉందని ఎంపీడీవో పైడితల్లి తెలిపారు.యోగా దినోత్స వంలో పాల్గొన్న వారందరికీ అల్పాహారం, తాగునీటి సౌకర్యం కల్పిం చడం జరిగిందని చెప్పారు.ఈసమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఏవో నాలి అర్జున రావు, బెంకిలి శ్రీనువాసరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ప్రతిష్ఠను పెంపొందించాలి

## జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం,జూన్ 20, మేజర్ న్యూస్ :** జిల్లా ప్రజలకు అందిస్తున్న రెవిన్యూ సేవలతో ఆ శాఖ ప్రతిష్ఠ మరింత పెంపొందాలని, ఆ దిశగా రెవిన్యూ శాఖాధికారులు, ఉద్యోగులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. గ్రామ రెవిన్యూ అధికారి నుంచి తహశీల్దార్ వరకు నిబద్ధతతో పనిచేసి ప్రజలకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో రెవిన్యూ దినోత్సవ వేడుకలు ఆ శాఖ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. ప్రభుత్వ శాఖల్లో అన్ని శాఖల కంటే రెవిన్యూ శాఖ చాలా కీలకమైందని, ఒక్కోసారి 24/7 విధులు నిర్వర్తించవలసి ఉంటుందని అన్నారు. ఎన్నికలు, ప్రకృతి వైపరీత్యాలు, భూసేకరణ, వివిధ రకాల పత్రాలు జారీ, ప్రభుత్వ పథకాల అమలు వంటి ప్రజలకు అందించాల్సిన అన్ని సేవలు రెవిన్యూ శాఖతో ముడిపడి ఉన్నాయని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల ( భారీవర్షాలు, వరదలు, భూకంపాలు) సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులను నిర్వర్తించవలసి ఉంటుందని, తమ క్షేమాన్ని ఆశించకుండా ప్రజల కొరకు నిశ్వార్ధంగా నిబద్ధతతో పనిచేసే శాఖ రెవిన్యూ మాత్రమేనని కొనియాడారు. రెవిన్యూ అధికారులు, ఉద్యోగులు పనిచేయడంలో ప్రణాళిక ఉండాలని, బాధ్యతగా చేస్తే మరింత మెరుగైన సేవలు అందించవచ్చని కలెక్టర్ హితవు పలికారు. రాబోయే రోజుల్లో ప్రతీ పని డిజిటలైజేషన్ అవుతుందని, కావున ప్రతీ ఉద్యోగి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని సూచించారు. ఆన్ లైన్ ద్వారా సేవలు అందించడం వలన పారదర్శకత ఉంటుందని, అదేవిధంగా ప్రపంచంలో ఎక్కడి నుంచైనా తన వివరాలను తెలుసుకునే సౌలభ్యం ఉంటుందని గుర్తుచేశారు. ముఖ్యంగా రెవిన్యూ శాఖలో పనిచేసే అధికారులకు తప్పనిసరిగా రెవిన్యూ చట్టాలపై అవగాహన ఉండాలని, హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేయాలని, అప్పుడే ప్రజలకు మంచి సేవలు అందించేందుకు వీలుంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం విశ్రాంత రెవిన్యూ ఉద్యోగులకు దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. కొండగొర్రి చుక్కా అలియాస్ కోనేరు అప్పారావుకు బొండేడ్ లేటర్ చట్టం ప్రకారం చెక్కును అందజేశారు.జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత మాట్లాడుతూ కుటుంబ శ్రేయస్సును వదలి, విధి నిర్వహణలో పూర్తిగా నిమగ్నమైన ఉద్యోగులు రెవిన్యూ ఉద్యోగులని కొనియాడారు. అన్ని సేవలు అందిస్తున్న రెవిన్యూ శాఖను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, ప్రజలతో మమేకం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అందించే సేవలు ద్వారా వారి మన్ననలను పొందాలని కోరారు. ఉత్తమ సేవలు అందించడం ద్వారా రెవిన్యూ ప్రతిష్ఠ మరింత పెరుగుతుందని, ఆ దిశగా అధికారులు, సిబ్బంది కృషిచేయాలన్నారు.రాష్ట్ర రెవిన్యూ శాఖ ఉపాధ్యక్షులు శ్రీరామమూర్తి, జిల్లా గ్రామ రెవిన్యూ సంఘం అధ్యక్షులు సింహాచలం నాయుడు, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి సీహెచ్,రాధా కృష్ణమూర్తి తదితరులు రెవిన్యూ శాఖ అందిస్తున్న సేవలను గుర్తుచేసుకున్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో భవిష్యత్తులో వేగవంతంగా మరిన్ని సేవలు అందించేలా కృషిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఉప కలెక్టర్లు, తహశీల్దారులు, ఉపతహశీల్దారులు, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 22న నెల్లిమర్లలో జాబ్ మేళా



**నెల్లిమర్ల, జూన్ 20, మేజర్ న్యూస్:** పట్టణంలోని సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 22వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రశాంత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ, ప్రభుత్వ జూనియర్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎస్ ఎస్ సి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ఐటిఐ, బిటెక్, పీజీ విద్యార్హత కలిగిన అభ్యర్థులు హాజరు కావాలని సూచించారు. 12 బహుళ జాతి కంపెనీలు మేళాలో పాల్గొంటాయన్నారు. అభ్యర్థులు తమ వివరాలను https://naipunyam. ap.gov.in అనే వెబ్ సైట్లో తప్పనిసరిగా పొందుపరచాలని ప్రశాంత్ కుమార్ సూచించారు.

# గురుకులంలో మిగులు సీట్లు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

## కళాశాల ప్రిన్సిపల్ సత్యవతి



**గరుగుబిల్లి ,జూన్ 20 ,మేజర్ న్యూస్:** గరుగుబిల్లి మండల కేంద్రం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురు కుల పాఠశాల మరియు కళాశాలలో ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిదవ తరగతిలో మిగిలి ఉన్న సీట్లు భర్తీకి దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతోందని గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సి పాల్ ఎస్ సత్యవతి వెల్లడించారు. మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల,గురుకుల పాఠశాల మరి యు కళాశాలలో శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. 6,7,8,9వ తరగతులకు సంబంధించి మిగిలి ఉన్న సీట్లు భర్తీకి గాను ఈనెల 23వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని ప్రిన్సిపాల్ సత్యవతి పేర్కొ న్నారు. పైతరగతులలో చేరేందుకు దరఖాస్తులు చేసుకున్న వారికి ఈనెల 25 తేదీన ఉదయం పది గంటల నుంచి 11 గంటల వరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరి యు కళాశాలలో పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా 2025౹20 26 విద్యా సంవత్సరంకు సంబంధం చి ఐదవ తరగతి మరియు ఇంటర్మీ డియట్ లో ప్రవేశాల కొరకు పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. అయితే ఈప్రవేశ పరీక్షలలో సీటు రాని వారు ఈనెల 22వ తేదీన ఐదవ తరగతి విద్యార్థులకు చీపురు పల్లి గురుకుల పాఠశాలలోనూ, ఈనెల 26వ తేదీన నెల్లిమర్ల గురు కుల పాఠశాల మరియు కళాశాలలో విద్యార్థులకు సీట్లు భర్తీకి సంబంధం చి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. మిగిలిన సీట్లు భర్తీకి సంబంధించి కౌన్సిలింగ్ నిమి త్తం విద్యార్థులు హాజరు కావాలని ప్రిన్సిపల్ సత్యవతి తెలిపారు. వివ రాలకు 9440 477 951, 9177 333885 మొబైల్ నెంబర్లకు సంప్ర దించాలని కోరారు.

# సైకోలను ప్రోత్సహించే జగన్ కు పార్టీని నడిపే అర్హత ఉందా : కిమిడి నాగార్జున



**చీపురుపల్లి జూన్ 20 మేజర్ న్యూస్:** పార్టీ కార్యకర్త సైకోలా వ్యవహరిస్తే ఖండించాల్సింది పోయి ప్రోత్సహిస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఆ పార్టీని నడిపే అర్హత ఉందా అని జిల్లా డిసిసిబి చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున ప్రశ్నించారు. శు క్రవారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. హింసను ప్రోత్సహిస్తున్న జగన్మోహన్ రెడ్డికి పార్టీ నడిపే అర్హత లేదన్నారు. రప్పా రప్పా నరికేస్తామని వైసీపీ కార్యకర్త అంటే దానిని సమర్థిస్తూ యువతకు ఇస్తున్న సందేశం ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, రాష్ట్ర ప్రజలకు జగన్మోహన్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రామంలో వార్డు సభ్యునిగా పోటీ చేయాలనుకునే వ్యక్తి కూడా తన నడవడికతో ప్రజలను ఆకట్టుకోవాలని చూస్తారని మంచిచెడులను గ్రహించి, మంచి చేయాలనే అనుకుంటారని నాగార్జున అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీరు చాలా అధ్వానంగా ఉందని, ఏ నాయకుడూ మాట్లాడని భాష, ఎవరూ సమర్ధించని వైఖరిని ప్రోత్సహిస్తున్నారని నాగార్జున అన్నారు. జగన్ పర్యటనలో ఒక సైకో యువకుడు రప్పా రప్పా అని పీకలను నరికేస్తామని ప్లకార్డులు ప్రదర్శిస్తే దానిని ఖండించాల్సింది పోయి, సమర్థిస్తారా? అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి మాటలను చూసి యువకులు చెడిపోతే ఎవరు బాధ్యత వహిస్తారని నాగార్జున ప్రశ్నించారు. నాయకుడు ప్రవర్తించే తీరు ఇదేనా అని నిలదీశారు. ఆ మాటలను వెనక్కి తీసుకొని, ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదే విధముగా విశాఖపట్నంలో ఘనంగా నిర్వహిస్తున్న యోగ దినోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమాలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రజా ఆరోగ్య దృశ్య నిర్వహిస్తున్న కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరు కావడం విశేషమన్నారు. విశాఖపట్నంలో జరుగనున్న మెగా యోగ డే గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించుకోనున్నట్టు నాగార్జున పేర్కొన్నారు.

## యోగాడేను

# విజయవంతం చేయాలి



**రామభద్రపురం, జూన్ 20 (మేజర్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జే సి.రాజు కోరారు. మండల పరిధిలోని నాయుడువలస గ్రామంలో శుక్రవారం యోగాపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మానవుడు యోగాను జీవన విధానంగా చేసుకొని తద్వారా ఆరోగ్యం పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి మానవులు ప్రశాంతంగా ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో యోగాసనాలతో శిక్షణ కల్పించారు. శనివారం 6 నుంచి 7 గంటల వరకు యోగా కార్యక్రమంలో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు, ఉపాధ్యాయులు కృష్ణంనాయుడు, ఎన్వి. రవణ, రాజమ్మ, జగదీశ్వరి పాల్గొన్నారు.

# జూలై 9 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

## సీఐటియు నాయకులు రమణ పిలుపు




**గరుగుబిల్లి, జూన్ 20 ,మేజర్ న్యూస్:** సార్వత్రిక సమ్మె విజయవంతంకై శుక్రవారం గరుగుబిల్లి మండల కేంద్రంలో సి ఐ టి యు ఆధ్వర్యంలో శుక్రవారం వివిధ రంగాల కార్మికులతో యూనియన్ నాయకులు చింతాడ గౌరమ్మ అధ్యక్షతన సమావేశంను నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి వి రమణ మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం అను సరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతి రేకంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్మిక సమ్మెను జయప్రదం చేయా లని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. రాజ్యాంగం కల్పించిన కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో లేబర్ కోడ్ లను ప్రవేశపెట్టడం ద్వారా కార్మికుల యొక్క హక్కులను కేంద్ర ప్రభుత్వం హరిస్తున్నదని విమ ర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల యొక్క వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అసంఘటితరంగ కార్మి కులకు సమగ్ర చట్టం చేయాలని భవనిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను భవనిర్మా కార్మికులకే ఖర్చు పెట్టేలా చట్టం రూపొందిం చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న అంగ న్వాడీ,ఆశ, మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు కనీస వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజనులు, రైతు లు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, గ్రామీణ వ్యవ సాయ కార్మికులకు ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయ కులు డి వెంకటనాయుడు,బాబు రావు అంగన్వాడి యూనియన్ నాయకులు సావిత్రి, కృష్ణవేణి, అరుణకుమారి, స్వాతి,గ్రీన్ అంబా సిడర్స్ యూనియన్ నాయకులు సామంతుల అప్పారావు,తది తరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య జయంతిని ఘనంగా నిర్వహించాలి: పాలవలస



**బాడంగి, జూన్ 20, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా ఎరుకల సేవా సంఘం సభ్యులందరూ వచ్చే నెల 6వ తేదీన ఏకలవ్య మహారాజు జయంతిని ఉమ్మడి విజయనగరం జిల్లాలోని వాడవాడలా ఘనంగా నిర్వహించాలని ఉమ్మడి విజయనగరం జిల్లా ఎరుకుల సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ గజరాయిని వలస ఎంపిటిసి పాలవలస గౌరు తెలిపారు శుక్రవారం ఆయన స్వగ్రామం ఎరుకుల పాకల గ్రామంలో సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ ఎరుకల జాతికి చెందిన మహానుభావుడు అయిన ఏకలవ్యుడి సేవలు, త్యాగం, మరియు వినయాన్ని గౌరవించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద మరియు వెనుకబడిన విద్యార్థులకు యువతకు స్ఫూర్తినిచ్చేలా ఏకలవ్య విగ్రహాలకు లేదంటే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లోనా ఎరుకల సమాజానికి చెందిన సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు ఇది సామూహిక చైతన్యానికి దారి తీసే పర్వదినమని ఆయన తెలిపారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



**బాడంగి, జూన్ 20, మేజర్ న్యూస్:** నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విత్తనాలు విక్రయించాలనిబాడంగి మండల వ్యవసాయాధికారి గొర్ల సూర్యప్రకాశ్ అన్నారు శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో బాడంగి వన్ సచివాలయంలో మండల పరిధిలో ఉన్న ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్స్ అందించాలన్న ఉద్దేశంతో నిర్వహించిన ఈ సమావేశంలో డీలర్స్ తో ఈ సందర్భంగా ఎం ఏ ఓ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ, రైతులకు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు విక్రయించిన ప్రతిసారీ తప్పనిసరిగా బిల్ జారీ చేయాలి అని స్పష్టం చేశారు. విత్తనాల డీలర్లు తమ వద్దకు స్టాక్ వచ్చిన వెంటనే లాట్ నెంబర్లు ఆధారంగా మొలక శాతం పరీక్షలు నిర్వహించి, పరీక్షలో ఉత్తీర్ణమైన విత్తనాలనే రైతులకు విక్రయించాలి అని చెప్పారు. అలాగే, ప్రతి షాప్ వద్ద స్టాక్ వివరాలు, విక్రయాలు, ధరల వివరాలను బహిరంగంగా ప్రదర్శించే విధంగా డిస్ప్లే బోర్డుల ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. రైతులకు అవసరమైన సమాచారం ఏవిధంగా సులభంగా అందుబాటులో ఉంచాలో ఆయన వివరించారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు ఏ ఈ ఓ లు సునీత, శరత్, రాంబాబు, వి ఏ ఏ లు ఎం .జయలక్ష్మి, వి. సాయికుమార్ తో పాటు మండలంలోని వివిధ డీలర్లు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యకరమైన సమాజం



**పాలకొండ, జూన్ 20, మేజర్ న్యూస్:** జీవితంలో యోగ ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తుంది అని,మానసిక ప్రశాం తతకు, శారీరక ఆరోగ్యానికి యోగా ఎంతగానో తోడ్పడుతుంది అని పాలకొండ టీడీపీ ఇంచార్జ్ పడాల. భూదేవి అన్నారు. ఈ నెల 21 వతేదీ అనగా రేపు విశాఖపట్నం యోగా దినోత్సవం గురించి పాలకొండ నియోజకవర్గం నుండి 45 మంది వాలంటీర్లను బస్సులో విశాఖపట్నం పంపించడం జరిగింది. యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవటం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా భూదేవి మాట్లాడుతూ ఈ నెల 21 న విశాఖపట్నం లో మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న యోగా దినోత్సవం లో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

## నిరుద్యోగ భృతి ఇస్తానని యువతను మోసం చేసిన కూటమి ప్రభుత్వం: ఏఐవైఎఫ్



**బొబ్బిలి జూన్ 20, మేజర్ న్యూస్:** ఏడాది పాలనలో యువతకు ఇచ్చిన హామీలపై నోరెత్తని కూటమి ప్రభుత్వం పై ఏఐవైఎఫ్ గోడ పత్రికలు శుక్రవారం విడుదల చేశారు. ఈ మేరకు ఏఐవైఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం యుగంధర్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు నెలకి రూ. 3 వేలు చొప్పున నిరుద్యోగ ఎ భృతి చెల్లిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిరుద్యోగ యువతకి ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారం చేజిక్కించుకున్నారు. తీరా అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా నిరుద్యోగ భృతి ఊసే ఎత్తని పరిస్థితి నెలకొంది. నిరుద్యోగ భృతి వస్తే పోటీ పరీక్షలకు శిక్షణ పొందుదామని నిరుద్యోగ భృతి ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్న నిరుద్యోగులను కూటమి నట్టేటముంచారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా 2025 ఫిబ్రవరి నెలలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ద్వారా నిర్వహించిన 'స్కిల్ సెన్సెక్స్ సర్వే' ప్రకారం 26 జిల్లాల్లో 2.67 కోట్ల మంది దగ్గర వివరాలను సేకరించగా ఉపాధి లేని వారి సంఖ్య కోటిన్నర ఎ పైనే ఉందని, రాష్ట్రంలో 18 నుండి 50సం।।ఎల మధ్య వయస్సు వారిలో ఏ ఉపాధి లేనివారు ఒక కోటి 56 లక్షల మందిఉన్నారని ప్రభుత్వగణాంకాలు తెలియజేస్తున్నాయి. వీరిలో 52.69 లక్షల మంది ఏదో ఒక పని చేస్తున్నట్లు తెలపగా 52.74 లక్షల మంది ఏ పనైనా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలపడం గమనార్హం. నిరుద్యోగ యువతకు వివిధ రంగాలలో నైపుణ్యం కలిగించేలా శిక్షణ ఇచ్చి 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రకటనలే తప్ప సంవత్సర కాలంలో నిరుద్యోగ యువతకు ఒరిగిందేమి లేదు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో సుమారు 3.20 లక్షల ఖాళీలు ఉన్నట్లు లెక్కలు చెబుతున్న ఖాళీ పోస్టులపై శ్వేతపత్రం విడుదలచేసే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదు. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఎప్పుడు భర్తీ చేస్తారో తెలియక కోటి ఆశలతో ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఎ పోరాడితేనే భవిత అని రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి ఏఐవైఎఫ్ పిలుపునిస్తున్నది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో యువతకి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. నిరుద్యోగ భృతి నెలకు 3000 ఇవ్వాలి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులు భర్తీ చేసి అమరావతిని ఫ్రీజోన్ గా ప్రకటించి 26 జిల్లాల నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల కోసం. నిరుద్యోగ అర్జీ స్వీకరణ కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కోట అప్పన్న, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వి శ్రవణ్, ఏఐవైఎఫ్ డివిజన్ కమిటీ నాయకులు పి చిన్న, ఆర్ శేఖర్, బి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాధవిని అడ్డగించడం సరికాదు



**నెల్లిమర్ల, జూన్ 20, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించే నిమిత్తం పరిశీలనకు విచ్చేసిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవిని అడ్డగించడం సరికాదని జనసేన పార్టీ నగర పంచాయతీ నాయకుడు గంటా సత్యనారాయణ హితవు పలికారు. నెల్లిమర్లలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంపావతి నది నుంచి పట్టణంలోని 6, 8, 9, 10 వార్డులకు తాగునీరు సరఫరా చేసే పైప్ లైన్ మరమ్మతులకు గురవడంతో గత కొన్నాళ్లుగా నీటి సరఫరా నిలిచిపోయిందన్నారు. సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే చొరవ తీసుకుని, మరమ్మతులు చేపట్టేలా చూస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంలో పట్టణవాసులతో మాట్లాడి, సమస్య తెలుసుకోవడానికి గురువారం విచ్చేసిన ఎమ్మెల్యేను వైఎస్సార్సీపీకి చెందిన కొంతమంది కార్యకర్తలు అడ్డగించడం సరికాదన్నారు. అటువంటి వారికి కూటమి పార్టీకి చెందిన కొంతమంది సహకరిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి చర్యలు సరికాదని సత్యనారాయణ హితవు పలికారు.

## మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం



**పాలకొండ, జూన్ 20, మేజర్ న్యూస్:** మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బొమ్మాలి భాను సుధాకర్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి అధికార మరియు ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన సభ్యులు హాజరైనప్పటికీ సమావేశం ప్రశాంత వాతావరణంలో జరిగింది. ఈ సమావేశంలో ఎంపీపీ బొమ్మాలి భాను మాట్లాడుతూ పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ సహకారంతో ఈ ప్రభుత్వంలో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవడానికి అవసరమైన అర్థవంతమైన చర్చలు జరపాలని, మండలంలో అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ మండలాన్ని అభివృద్ధి పదంలో నడిపించడానికి తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంవి రంగారావు గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఆమోదించిన కార్యక్రమాలను సవివరంగా వివరించి బడ్జెట్ కి సంబంధించిన లెక్కలను సవివరంగా సభ ముందు ఉంచడం జరిగింది. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు పాలవలస గౌరీ పార్వతి , వైస్ ఎంపీపీలు వాకమూడి అనిల్ కుమార్ , కనపాక సూర్య ప్రకాష్ , మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులుగా కర్నేన అప్పలనాయుడు జాడ శ్రీధర్ పాల్గొన్నారు. ఎంపిటిసి సభ్యులు మరియు పంచాయతీ సర్పంచులు విరివిగా హాజరైన ఈ సమావేశంలో మండలంలో గల గ్రామపంచాయతీలు అభివృద్ధికి అవసరమైన పంచాయతీ తీర్మానాలను ప్రతి గ్రామపంచాయతీ సర్పంచ్ కూడా ప్రజాప్రతినిధులు గాని, నాయకులు గాని మండల పరిషత్ %ఒ% జిల్లా పరిషత్ %ఒ% కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి కానీ తీసుకొచ్చిన నిధులకు సంబంధించిన అభివృద్ధి పనులను ఆటంకం కల్పించకుండా పంచాయితీ తీర్మానాలను అందించాలని సభ వేదిక నుండి సూచించడం జరిగింది. వివిధ శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులతో సమీక్షలు నిర్వహించి సవివరమైన చర్చలు చేయడం జరిగింది. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తోటపల్లి ఎడమ కాలువ ద్వారా పూర్తిస్థాయిలో సాగునీరందించాలి

### తోటపల్లి ప్రాజెక్టు వద్ద ఎడమ కాలువ షట్టర్లు పరిశీలించిన ఎమ్మెల్సీ తదితరులు



**గరుగుబిల్లి, జూన్ 20, మేజర్ న్యూస్:** తోటపల్లి ప్రాజెక్టు పరిధిలోని ఎడమ కాలువ అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేసి ఈఏడాది ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్, పాలకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వాస రాయి కళావతిలు డిమాండ్ చేశారు. ఈమేరకు ఎమ్మెల్సీ సభ్య లు పాలవలస విక్రాంత్, మాజీ శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలువ పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు తో కలిసి శుక్రవారం తోటపల్లి ప్రాజెక్టు ఎడమ కాలువను పరిశీలించడంతో పాటు కాలువకు సంబంధించిన మెయిన్ మెయిన్ గేట్ షట్టర్ ను పరిశీలించారు. అనంతరం తోటపల్లి ప్రాజెక్టు ఎడమ కాలువ వద్ద ఎమ్మెల్సీ సభ్యులు విక్రాంత్ తోపాటు మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతిలు మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కి సంబంధించి తోటపల్లి ఎడమ కాలువ ద్వారా శివారు గ్రామాల వరకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలని పేర్కొన్నారు. అదే విధంగా ఎడమ కాలువకు సంబం ధించిన షట్టర్ మరమ్మత్తు పనులను తక్షణ మే పూర్తి చేయాలని తెలిపా రు. కాలువ పరిధిలోని అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతి పదికన పూర్తి చేయడంతో పాటు, ఖరీఫ్ సీజన్ కి సంబంధించి సకాలం లో సాగు నీరును విడుదల చేయాలని తోటపల్లి ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులను కోరారు.

## భూ సమస్యల పరిష్కారానికై రెవెన్యూ శాఖ అత్యంత కీలకం



**పాచిపెంట, జూన్ 20, మేజర్ న్యూస్:** భూ సమస్యల పరిష్కారం కొరకు రెవిన్యూ శాఖ అత్యంత కీలకమైనదని సాలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ తెలిపారు. మండల కేంద్రంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం రెవెన్యూ డే అను కార్యక్రమాన్ని డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. రెవెన్యూ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సాలూరు ఏఎంసి చైర్మన్ ముఖి సూర్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యంగా రెవిన్యూ శాఖ యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ రైతులు తమ సాగు చేస్తున్న భూములు దశాబ్దాలు కాలం నుండి రెవిన్యూ రికార్డులో తప్పులు తో రైతుల సతమతం అవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అనేక విధాలుగా నూతన విధానాలను అవలంబించినప్పటికీ రైతులు ఇబ్బంది పడవలసి వస్తుందని ఆయన అన్నారు. అలాగే మండల టిడిపి నాయకులు మరియు పాంచాలి సర్పంచ్ జి యుగంధర్ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు రెవిన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండేందుకు నూతన విధానాలు ప్రారంభించారని మరింత ప్రజలకు చేరువలో ఉన్నందుకు ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆన్లైన్ విధానాన్ని తీసుకొచ్చారని ఆయన అన్నారు. అదే విధంగా రెవెన్యూ శాఖ ప్రజల సమస్యలు తెలుసుకుని తక్షణ పరిష్కారానికి దిశగా సిబ్బంది పని చేయాలని ఆయన సూచించారు. అధిక సంఖ్యలో దశాబ్దం కాలంగా పెండింగ్లో ఉన్న భూములు భూములు సరిచేసి రైతులకు అందే విధంగా సిబ్బంది కృషి చేయాలని కోరారు. నీటి సంఘం డైరెక్టర్ మతాల బలరాం మాట్లాడుతూ దశాబ్దాలు కాలంగా తోట వలస రెవెన్యూ పరిధిలో చాలామంది రైతులు భూ సమస్యల పై దశాబ్దాల కాలంగా ఇబ్బందులకు గురవుతున్నారని, తరతరాలుగా సాగు చేస్తున్న భూములు రికార్డుల్లో తప్పులు తడకలు పడటం వల్ల జరాయితి అయినప్పటికీ వారి అవసరాలకు ప్రభుత్వ రుణాలను పొందలేకపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు దండి ఏడుకొండలరావు, పళ్ళెడ ఉమామహేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు కొరిపిల్లి సురేష్, పూసర్ల నర్సింగ రావు, మండల తెలుగుదేశం నాయకులు చల్ల కనక మరియు రైతులు పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: డీటీ గౌరి శంకర్రావు



**బొబ్బిలి, జూన్ 20, మేజర్ న్యూస్:** రెవెన్యూ శాఖ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎన్నికల డిటి గౌరి శంకర్రావు తెలిపారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి ఈ రెవెన్యూ వ్యవస్థ ఎంతో పటిష్టంగా అమలు అవుతున్న విషయాన్ని తెలిపారు. అలాగే తెలంగాణ లో విఆర్వో వ్యవస్థను రద్దు చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించిందని తదుపరి వచ్చిన ప్రభుత్వం విఆర్వో వ్యవస్థను పునరుద్ధరణ చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి లు సుబ్బారావు, రెడ్డి సాయి కృష్ణ, ఆర్ ఐ రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రెవెన్యూ డే కార్యక్రమం



సీతానగరం, జూన్ 20, మేజర్ న్యూస్: మండల తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ వేడు కలను మండల ఉప తహసిల్దార్ ఏ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో రెవిన్యూ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా అందరికీ రెవిన్యూ డే శుభాకాంక్షలు తెలియ జేశారు.అనంతరం జరిగిన సమా వేశంలో ఉపతహసిల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో పనిచేయడం అనేది గర్వపడాల్సిన విషయమని .రెవిన్యూ శాఖ అనేది ఒక వ్యవస్థ అని ఈ మేరకు రెవెన్యూ శాఖలో ఎక్కువ మొత్తంలో నవీకరణ విషయాలు ఉంటాయని .రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎప్పటికప్పుడు అప్డేట్ అవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపా రు. అనంతరం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాల హరిబాబు. పెదబోగిలి మేజర్ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ కంకణపల్లి అరవింద తో పాటు తదితరులు మాట్లాడుతూ ముఖ్యంగా రెవిన్యూ శాఖ యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ రైతులు తమ సాగు చేస్తున్న భూములు దశాబ్దాలు కాలం నుండి రెవిన్యూ రికార్డులో తప్పులు తో రైతుల సతమతం అవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అనేక విధాలుగా నూతన విధానాలను అవలంబించినప్పటికీ రైతులు ఇబ్బంది పడవలసి వస్తుందని ఆయన అన్నారు. అలాగే ప్రజలకు అందుబాటులో ఉండేందుకు నూతన విధానాలు ప్రారంభించారని మరింత ప్రజలకు చేరువలో ఉన్నందుకు ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆన్లైన్ విధానాన్ని తీసుకొచ్చారని . అదే విధంగా రెవెన్యూ శాఖ ప్రజల సమస్యలు తెలుసుకుని తక్షణ పరిష్కారానికి దిశగా సిబ్బంది పని చేయాలని ఆయన సూచించారు. అనంతరం రెవెన్యూ డిపార్ట్మెంట్లో రిటైర్ అయినా ఉద్యోగస్తులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాస్. వీఆర్వో కుమార్ .రెవిన్యూ సిబ్బంది . పల్లు గ్రామ పంచాయతీ సర్పంచులు . ఎంపీడీవో ఎం.ఎల్.ఎన్ ప్రసాద్ . మాజీ ఎంపీటీసీ సబ్బాను బుడిది శ్రీధర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా 14వ మహాసభలను విజయవంతం చేయాలి



**రామభద్రపురం, జూన్ 20(మేజర్ న్యూస్):** జిల్లా సీపీఐ 14వ మహాసభలు విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు కోరారు. మండల కేంద్రంలో ఆయన విలేఖర్లతో మాట్లాడారు. సీపీఐ పార్టీ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ మహాసభలు నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా బొబ్బిలి నియోజకవర్గంలో జూలై 26,27 తేదీల్లో మినీ మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ మహాసభలో చర్చించి భవిష్యత్తు ఉద్యమానికి అవసరమైన కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలు సాగుచేస్తున్న భూములకు సాగు హక్కులు కల్పించాలని, బొబ్బిలి గ్రోత్ సెంటర్ లో కం పెనీలు అభివృద్ధి చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని, ప్రధానంగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అలాగే ఈ మహాసభలో నూతన నాయకత్వ ఎంపికతోపాటు రైతు, కార్మిక, కర్షక, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, ప్రభుత్వానికి వారదిగా ఉంటూ సీపీఐ అనేక ఉద్యమాలు చేపట్టడానికి ఈ సభలు దోహదం చేస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ యువజన కార్యదర్శి కోట అప్పన్న పాల్గొన్నారు.

## యోగ డే సెలవు ప్రకటించినా
# తెరుచుకున్న ప్రైవేటు పాఠశాలలు

### పబ్లిక్ హాలిడేస్, వేసవి సెలవుల్లో కూడా ప్రత్యేక తరగతులు.!
### మండల విద్యాశాఖ అధికారి ఆదేశాలు భే ఖాతరు.!

**మెరకముడిదాం, జూన్ 20 మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా శలవు దినాల్లో పాఠశాలలు నిర్వహిస్తూ ప్రభుత్వ నిబంధనలకు తిలోదకాలు ఇస్తున్నారు. శలవు దినాల్లో కూడా పాఠశాలలు తెరచి బాల్యం లో ఉన్న పిల్లలకు మానసిక ఒత్తిడి కలిగిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మండల విద్యాశాఖ అధికారి యోగా డే సందర్భంగా 20, 21వ తేదీల్లో ప్రైవేటు పాఠశాలలు తెరవ రాదని ఈ నెల 19వ తేదీ రాత్రి మండల విద్యాశాఖాధికారి ఎం.చంద్ర శేఖర్ మండలం లో ఉన్న అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల వారికి వాట్సాప్ సందేశాన్ని పంపినా కొన్ని ప్రవేటు పాఠశాలలు మండల విద్యాశాఖ అధికారి అదేశాలును బేఖాతరు చేసినట్లు సమాచారం. తరచూ ప్రవేటు పాఠశాలలు వారు శలవు దినాల్లో పాఠశాలలు తెరుస్తున్నారన్న ఆరోపణల పై "మేజర్ న్యూస్" పరిశీలన చేయగా కొన్ని చోట్ల తెరచినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ప్రవేటు పాఠశాలలు వారు విద్యాశాఖ పరిధిలో తాము లేనట్లుగానూ, స్వయం ప్రతి పత్తిగా వ్యవహరిస్తూన్నారని అలాంటి పాఠశాలల పై మండల విద్యా శాఖాధికా ధికారులు చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. గతంలో కూడా పబ్లిక్ హాలిడేస్ లోనూ, ప్రభుత్వం ప్రకటించిన సెలవల్లోనూ, వేసవి సెలవుల్లోనూ ప్రత్యేక తరగతుల పేరుతో పాఠశాలలు తెరిచారు. కొన్ని పాఠశాల యాజమాన్యాలు ధనార్జన కొరకు అంగన్వాడి పిల్లలను తమ పాఠశాలలో చేర్పించుకుని ఆ పసి పిల్లలను పోషకాహారానికి దూరం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొన్ని పాఠశాలల వారైతే మండల విద్యాశాఖ అధికారి జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతులు లేకుండానే షిఫ్టింగ్ లెటర్ ఇవ్వకుండానే ఒక దగ్గర అయితే పాఠశాల వేరే దగ్గర నిర్వహిస్తున్నారని మండల విద్యా శాఖాధికారి వారికి పిర్యాదులు వెల్లినట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు నిర్వహించడమే కాకుండా ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా ప్రత్యేక తరగతుల ముసుగులో తరగతులు నిర్వహిస్తూ విద్యా హక్కు చట్టం కు తూట్లు పొడుస్తున్నారు. విద్యార్థుల స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారు. ఇప్పటికైనా మండల విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రభత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**మండల విద్యాశాఖ అధికారి ఎం. చంద్ర శేఖర్ వివరణ:** కొన్ని ప్రవేటు పాఠశాలలు శలవు దినాల్లో కూడా తెరచుకుంటున్నాయని తమకు ఫిర్యాదు అందడం వాస్తవమే నన్నారు. అలాంటి పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.మండలం లో కొన్ని ప్రవేటు పాఠశాలలు ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని నేరం రుజువైతే అలాంటి పాఠశాలల అనుమతులు రద్దు చేస్తామని, మండల విద్యా శాఖాధికారి ఎం. చంద్ర శేఖర్ తెలియ జేశారు.

## సిరిసహస్ర పుట్టినరోజున స్వామి వారికి 12 యూనిట్స్ 20 ఎం.ఎం. మెటల్ విరాళం



**విజయనగరం టౌన్, జూన్ 20 మేజర్ న్యూస్:** శుక్రవారం సిరి సహస్ర రైజింగ్ పాలస్, ధర్మపురి నందు శ్రీ పంచ ముఖ ఆంజనేయస్వామి దేవాలయం ఎన్.సి.ఎస్. రోడ్డు, విజయనగరం వారు చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) పుట్టినరోజు సందర్భంగా సిరమ్మ ను కలిసి శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి శేష వస్త్రం ను వేసి చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ)ను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సిరిసహస్ర తన పుట్టినరోజు ను పురస్కరించుకొని స్వామి వారికి 12 యూనిట్స్ 20 ఎం.ఎం.మెటల్ పిక్కను అన్నప్రసాద భవన నిర్మాణం నకు విరాళం గా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ఎం.వి.చలం, జి.యస్.గుప్తా, పి.కామరాజు, మనోజ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్త్ అవుతున్న విద్యుత్ స్తంభం

## విద్యుత్ షాక్‌తో మూగజీవి మృతి



**దుంబ్రిగుడ, జూన్ 20, మేజర్‌న్యూస్:** విద్యుత్ షాక్ తో మూగజీవి మృతి. దీనికి సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పోతంగి పంచాయితీ పాముురాయ్ గ్రామంలో చిన్న పార్టీ కురిసిన వర్షానికి విద్యుత్ స్తంభం ఎర్త్ అవడంతో అటువైపు వెళ్తున్న మేక విద్యుత్ స్తంభానికి దగ్గరగా వెళ్లడం వల్ల కరెంటు షాక్ తగలడం వల్ల మేక అక్కడికక్కడే మృతి చెందిందని గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న మేక యాజమాని గేమ్మెలి. మోహన్ అనే గిరిజనుడు పెంచుకున్న మేక మృతి చెందడంతో కన్నీరు మున్నీరై నష్టపోయానని అధికారులు ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

# ప్రత్యేక డిఎస్సీ ప్రకటనలపై నిర్లక్ష్యం చేస్తే ఆందోళన ఉధృతం



**అరకులోయ, జూన్ 20, మేజర్‌న్యూస్:** ప్రత్యేక డిఎస్సీ ప్రకటనలపై నిర్లక్ష్యం చేస్తే ఆందోళన ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్,ఈ సంఘం మండలశాఖ నాయకులు కిల్లో.జగన్నాథం, టి.జోషి,జి.బుజ్జి బాబు హెచ్చరించారు.స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్పెషల్ డిఎస్సి పై వెంటనే ప్రకటన చేయకపోతే పోరు బాట పట్టడం తప్పదన్నారు. విశాఖపట్నంలో ప్రత్యేక డిఎస్సి పై ప్రకటన చేయకపోతే ఆందోళన కార్యక్రమాన్ని తీవ్రతరం చేసేందుకు గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం విశాఖ మహానగరంలో ప్రతిష్టాత్మకంగా ఈనెల 21వ తేదీ శనివారం నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక డీఎస్సీ పై స్పష్టమైన ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం ప్రకటించాల్సిన ఈ అంశంపై అవసరమైతే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జోక్యం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయకుండా ఎందుకో కాలయాపన చేస్తోందని వారు విమర్శించారు. ఏజెన్సీలోని ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా మెగా డీఎస్సీ నుంచి మినహాయించి ఆదివాసుల కోసం ప్రత్యేకంగా డిఎస్సి నోటిఫికేషన్ జారీ చేయాలని వారు కోరారు.ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులకు నూటికి నూరు శాతం ఉద్యోగ నియామక రిజర్వేషన్ల కోసం ప్రత్యేక చట్టం చేయాలని పొద్దు.బాలదేవ్,జగన్నాథం, జోషి,బుజ్జిబాబు విజ్ఞప్తి చేశారు.

# మోడీ స్వాగతంలో బీజేపీ అగ్రనేతలతో సిరిపురం



**కొత్తూరు, జూన్ 20, మేజర్‌న్యూస్:** ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ విశాఖ వస్తున్న సందర్భంగా స్వాగతం పలికేందుకు విమానశ్రయం లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరి తో బీజేపీ అగ్ర నేతలు తోపాటు జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరారావు ఐ యన్ యస్ డి ఏ జి ఏ విఐపి లాంజ్ కు చేరుకొన్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు డి పురందేశ్వరి ,హెచ్చర్ల ఎమ్మెల్యే నదుకుంటి ఈశ్వరరావు,శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు, కాకినాడ అధ్యక్షులు విస్వేశ్వరరావు, విజయనగరం అధ్యక్షులు రాజేష్ వర్మ ఉన్నారు.

# రక్త మోడుతున్న రహదారులు..

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ.. నలుగురికి గాయాలు

## సంఘటన స్థలం నుంచి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు

## ప్రథమ చికిత్స అనంతరం క్షతగాత్రులను విశాఖపట్నం, పాడేరు జిల్లా ఆసుపత్రులకు తరలింపు







**చింతపల్లి, జూన్ 20, మేజర్‌న్యూస్:** చింతపల్లి - నర్సీపట్నం ప్రధాన రహదారి లోని పెద్దగెడ్డ - రౌ రింతాడ గ్రామాల సమీపం లోని ప్రధాన రహ దారి పై జరుగుతున్న వరుస ప్రమా దాలతో రహదారులు రక్తమోడుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం ఎదురెదురు గా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘట నలో నలుగురు వ్యక్తులకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని ఉన్నత వైద్యాని కై చింతపల్లి నుంచి విశాఖపట్నం,పాడేరు జిల్లా ఆసుపత్రులకు తరలించారు.ఈ సంఘటన కు సంబంధించి ప్రాథమి కంగా అందిన సమాచారం మేరకు చింతపల్లి మండలంలోని రౌ రింతాడ గ్రామ సమీపం లో శుక్రవారం సాయంత్రం ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు బలంగా ఢీకొన్న సంఘటనలో ఎర్ర బొమ్మల గ్రామానికి చెందిన బేరా వెంకట రమణ, హేమలత దంపతులు, అదేవిధంగా మరో ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న కిన్నెర్ల గ్రామానికి చెందిన ఇరువురు యువకులు కొర్ర వినోద్ కుమార్, నీలకంఠంలు తీవ్రం గా గాయ పడ్డారు. గాయపడిన వారి ని సమీప గ్రామస్తులు, అటుగా వెళ్తున్న ప్రయాణీకులు, వాహన చోదకులు సంఘటనను గమనించి క్షతగా త్రులకు సపర్యలు చేయడం తో పాటు 108 అంబులెన్స్ కు సమాచారం ఇచ్చారు.దీంతో హుటాహుటీ న సంఘటన స్థలానికి చేరుకున్న అంబులెన్స్ క్షతగాత్రు లను చింతపల్లి ఏరియా ఆసుపత్రిని తర లించారు. చింతపల్లి ఆసుపత్రి లో ప్రథమ చికిత్స అందించారు. అనం తరం పరిస్థితి విషమంగా ఉండడం తో ఎర్రబొమ్మలు గ్రామానికి చెందిన వెంకట రమణ దంపతులను విశాఖ పట్నం కింగ్ జార్జ్ ఆసుపత్రికి, అదే విధంగా కిన్నెర్ల గ్రామానికి చెందిన యువకులు కొర్ర వినోద్ కుమార్, నీలకంఠం లను పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఇలా ఉండగా గత నెలలో ఇదే గ్రామాల మధ్య బస్సు, ద్విచక్రవాహనం ను ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా, ఇరువురు గాయ పడిన విషయం పాఠకులకు తెలిసిందే..

# విశాఖలో యోగ డే విజయవంతం చేయాలి



**కోటబొమ్మాలి, జూన్ 20, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విశాఖపట్నంలో నేడు శనివారం నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్వచ్ఛందంగా ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి కోటబొమ్మాలి నేత నౌగాపు నాగరాజు పిలుపునిచ్చారు.శుక్రవారం ఆయన కోటబొమ్మాలి లో మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచమంతా అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటుందని,ఈసారి మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత భారీగా ఒక మాస్ యోగ కార్యక్రమం నిర్వహించి .. అంతకుముందు గుజరాత్ రాష్ట్రంలో నెలకొల్పిన గిన్నిస్ బుక్ రికార్డును అధిగమించేందుకు విశాఖపట్నంలో జూన్ 21వ తేదీ ఆర్కే బీచ్ నుంచి శ్రీకాకుళం వరకు సుమారు 5 లక్షల మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని నాగరాజు పేర్కొన్నారు.ఈ యోగ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు. యోగ అత్యంత ప్రాచీనమైన భారతదేశంలో రూపొందించిన ప్రక్రియ అని తెలిపారు. పూర్వీకులు యోగాను రూపకల్పన చేశారని వివరించారు.దైనందిన జీవితంలో మానవులందరూ యోగాను సాధన చేస్తే వారి శరీరం ఆరోగ్యంగా,మానసిక స్థితి సమతుల్యంతో అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.ఇటువంటి యోగ ప్రక్రియ ను భారతదేశానికి పరిమితం కాకుండా ప్రపంచానికి పరిచయం చేస్తే బాగుంటుందనే ఉద్దేశంతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితికి ప్రతిపాదించారన్నారు. అందుకు ఐక్య రాజ్య సమితి ఆమోదించి జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటించిందని తెలిపారు. 2047 సంవత్సరం నాటికి ఆర్థికంగా సంక్షేమంగా భారతదేశం వికసిత భారత్ వైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేయడం ఖాయమన్నారు. ఇటువంటి భారీ కార్యక్రమానికి అన్ని వర్గాలకు చెందిన పౌర సమాజం యోగ దినోత్సవం లో పాల్గొని విజయవంతం చేయాలని నాగరాజు కోరారు.

# సేవలు స్ఫూర్తి దాయకం



**ఉక్కు నగరం, జూన్ 20, మేజర్‌న్యూస్:** విశాఖ ఉక్కు కర్మాగారం లో మూడు దశాబ్దాలకు పైగా విధులు నిర్వహించి ఈనెల 30 న ఉద్యోగ విరమణ చేయనున్న ఉక్కు జనరల్ ఫోర్మెన్లు జి. ఆనంద్ ( ఎం.ఎం.ఎస్ ఎం) ,బి. సాయిరాం (టెలికాం)ల అత్మీయ సత్కార కార్యక్రమం స్టీల్ ఏ.ఐ.టి.యూ.సి ఆధ్వర్యం లో శుక్రవారం జరిగింది. కార్యక్రమానికి స్టీల్ ఏ.ఐ టి.యూ సి అధ్యక్షులు కె.ఎస్ ఎన్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ చేయనున్న జి.ఆనంద్ , బి. సాయిరాం లు ఏ. ఐ.టి యూ సి లో కీలకంగా పని చేస్తూ యూనియన్ నేతలుగా ఎదిగారని కొనియాడారు , ఉక్కు ఉద్యోగులుగా ఉక్కు కర్మాగారం ప్రగతికి కృషి చేస్తూ యూనియన్ బలోపేతానికి కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమం లో ఆనంద్ , సాయిరాం లను జ్ఞాపికలు , బొకేలతో ఘనంగా సత్కరించారు. డొక్కా నర్సింగరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తాండ్ర కనక రాజు, ఎస్.మోహన్ బాబు, బి.ఎం ఎల్ నాయుడు , డి.దేముడు , టి.ఎస్.ఎన్ , గంటా రాజు, చీకటి శ్రీనివాస్ రావు , సి.హెచ్ రవి పాల్ , శివ రామ కృష్ణ , శ్రీనివాస్, పి.వి.సాగర్ , జీవి రమణా రావు , చిట్టిబాబు తో పాటు ఏ. ఐ.టి.యూ సి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో విద్యాభివృద్ధికి ప్రాధాన్యత



**మెలియాపుట్టి, జూన్ 20, మేజర్‌న్యూస్:** విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని టీడీపీనాయకులు అన పాన రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మెలియాపుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా ర్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు, నోట్పుస్తకాలు, బ్యాగు, షూస్ వంటివి ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. పిల్లలకు సులభతరంగా అర్థమయ్యేలా ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోజ ఎంఈఓ లు ఎస్ .దేవేంద్రరావు, ఎం. పద్మనాభరావు , ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి, చైర్మన్ బూరగానే చిన్నబాబు, స్వప్న, వై రాజమోహన్రావు, ఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రెవెన్యూ డే వేడుకలు



**మెలియాపుట్టి, జూన్ 20, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ డేను పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గతంలో విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన కే .శేషగిరిరావు, లక్ష్మీనారాయణ తో పాటు పలువురు రెవెన్యూ ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భముగా డిప్యూటీ తాసిల్దార్ రాము మాట్లాడుతూ... బ్రిటిష్ కాలం నుండి రెవిన్యూ అధికారులు ప్రజల సమస్యలను పరిశీలించి సేవలు అందిస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ జగన్ మోహన్ రావు ,రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం



**ఆమదాలవలస, జూన్ 20, మేజర్‌న్యూస్:** క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలోని టిడిపి కార్యాలయ ఆవరణలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్య క్రమాన్ని నిర్వహించి, ప్రజల నుండి అర్జీలు అందుకోవడంతోపాటు సంబం ధిత అధికారులతో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరిగింది. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, మున్సి పాలిటీకి చెందిన ప్రజలు వివిధ సమస్యలపై ఎమ్మెల్యే రవికుమార్ కు అర్జీలు ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. దశలవారీగా కొన్ని సమస్య లు పరిష్కరించేటప్పుడు ప్రజలు సహనం వహించాలన్నారు. ఈ కార్యక్రమ ంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నారాయణ పురం ఆనకట్ట చైర్మన్ సనపల ఢిల్లీశ్వరరావు, టిడిపి నాయకులు తమ్మినేని శ్రీనివాసరావు, అన్నెపు భాస్కరరావు, దవళ అప్పలనాయుడు పాల్గొన్నారు.

## బి సి సంక్షేమ సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి దర్శిగా కిల్లి



**కొత్తూరు, జూన్ 20, మేజర్‌న్యూస్:** జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గా కొత్తూరు మండలం మెట్టూరు కు చెందిన కిల్లి కుమారస్వామిని నియమించారు. హైదరాబాద్ లోని బిసి సంక్షేమ సంఘం కేంద్ర కార్యాలయం లో ఆ సంఘ జాతీయ అధ్యక్షులు, రాజ్య సభ సభ్యులు ఆర్ కృష్ణయ్య కుమార స్వామికి నియామకపు పత్రాన్ని అందజేశారు. జిల్లా లో బిసి సంఘం అభ్యున్నతికి తన వంతు సహకారం చేస్తానని, సంఘం కార్యక్రమాలు ప్రజల్లోనికి తీసుకొని వెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు. జాతీయ అధ్యక్షులు తన మీద పెట్టిన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించి బిసి ల అభ్యున్నతికి కృషిచేస్తానని అన్నారు. కార్య క్రమంలో రాష్ట్ర సంఘం అధ్యక్షులు వై నాగేశ్వరరావు,రాష్ట్ర ఇంచార్జ్ వై నూకమ్మ ,రాష్ట్ర కార్యదర్శి పిల్లా కన్నం నాయుడు, జిల్లా అధ్యక్షులు కూటికుప్పల సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీ గణపతి ఆలయం వార్షికోత్సవం



**సంతబొమ్మాలి, జూన్ 20, మేజర్‌న్యూస్:** మండలంలో నౌపడ గ్రామం టెక్కలి వీధిలో గల శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వార్షికోత్సవం శుక్రవారం నాడు వైభవంగా నిర్వహించారు. వేద పండితులు బరాడ విశ్వగురు శర్మ, విధాత శ్రీ నాగేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు లక్ష్మీ గణపతి హెూమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. దుర్గారావు బాబ్జి లక్ష్మీ దంపతులు ఈ పూజలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు వార్షికోత్సవ పూజలు నిర్వహించారు. స్వామివారికి మహా హెూమాలు పూర్ణాహుతి సమర్పించి అనంతరం మహా హారతి ఇచ్చారు. భక్తులకు విశేషంగా ప్రసాద్ వితరణ చేసి. నిరుపేదలకు బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజల్లో భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## పోర్టు పరిహారం ఇప్పించండి మహాప్రభో



**సంతబొమ్మాలి, జూన్ 20, మేజర్‌న్యూస్:** మూలపేట పోర్టు నిర్మాణంతో సర్వస్వం కోల్పోయిన ఇంతవరకు ఎటువంటి పరిహారం ఇవ్వలేదని పరిహారం ఇప్పించండి మహాప్రభో అంటూ విష్ణు చక్రం గ్రామానికి చెందిన దంపతులు గిన్ని ఈశ్వరరావు, మహాలక్ష్మి కోరుతున్నారు. గురువారం వీరు విలేకరులతో మాట్లాడారు. పిడిఎఫ్ లిస్టులో మా పేరు ఉన్న ఇంతవరకు పరిహారం ఇవ్వలేదు. భూమి నష్ట పరిహారం, ఇంటి పరిహారం కూడా ఇవ్వలేదు. పోర్టు పునరావసా కేంద్రంలో ఐదు సెంట్లు భూమి కూడా ఇవ్వలేదు. మా ఊర్లో అందరికీ ఇచ్చి మాకు ఎటువంటి పరిహారం ఇవ్వలేదు. అందరూ ఊరు ఖాళీ చేసి వెళ్ళిపోతున్నారని, నేను ఒక్కరినే ఈ ఊరిలో ఉండి ఏం చేయగలను అని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికోసం టెక్కలి ఆర్డిఓ ,జిల్లా కలెక్టర్ చుట్టూ తిరిగిన న్యాయం జరగలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి న్యాయపరంగా నాకు రావలసిన పరిహారాలను ఇప్పించవలసిందిగా దంపతులు కోరుతున్నారు.

## నల్లబెల్లం విక్రయిస్తే చర్యలు తప్పవు

### ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ రామచంద్రరరావు



**పలాస, జూన్ 20, మేజర్‌న్యూస్:** వ్యాపారులు తమ దుఖానాలలో నల్లబెల్లం విక్రయిస్తే వారపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ పైడి.రామచంద్రరరావు హెచ్చరించారు.పలాస ఎక్సైజ్ కార్యాలయంలో శుక్రవారం పలాస కాశీబుగ్గ జంటపట్టణాలలో ఉన్న వ్యాపారులతో ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం కార్యాలయం రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభత్వం నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా నాటుసారా రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తుందని అందుకు మీరంతా సహకరించాలని కోరారు.నల్లబెల్లాన్ని ఎవరూ విక్రయించ కూడదని, ఎవరైన నల్లబెల్లం కోసం వస్తే తమకు సమాచారం ఇవ్వాలని వ్యాపారులకు కోరారు.బెల్లం వ్యాపారస్తులు బిఎన్ఎస్ఎస్ యాక్టు కింద బైండోవర్ కావాలని కోరారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ సూపరెండెంట్ ఎం.గోపాలక్రిష్ణ,పలాస ఎక్సైజ్ సిఐ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు అధికారికి ఘన సత్కారం




**ఉక్కు నగరం, జూన్ 20, మేజర్‌న్యూస్:** ఈ నెల 30 న ఉద్యోగ విరమణ చేయనున్న ఉక్కు ఇన్స్ట్రుమెంటేషన్ డి.జిఎం కు ఆత్మీయ సత్కారం లభించింది . శుక్ర వారం ఇన్స్ట్రుమెంటేషన్ విభాగం లో జరిగిన కార్యక్రమానికి ఇన్స్ట్రుమెంటేషన్ విభాగాధిపతి విష్ణురాం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇన్స్ట్రుమెంటేషన్ విభాగం లో అధికారిగా విధులు నిర్వహిస్తున్న హెచ్. రామ్మోహన్ రావు దొర ఈ నెల 30 న ఉద్యోగ విరమణ చేస్తున్నారని ,ఆయన ఉక్కు కర్మాగారం ప్రగతికి ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు , ఉద్యోగులు వై.వి.రమణ , లక్ష్మినారాయణ హనుమంతరావు , ప్రసాద్ , ఎం.ఆర్ నాగేశ్వర్ రావు , జె.శ్రీనివాస్ , వై.నాగేశ్వర్ రావు అధికారులు ఎస్.ఎల్ వి ఆనంద్ , శాస్త్రి పాల్గొన్నారు .కార్యక్రమం లో రామ్మోహన్ రావు దొరను జ్ఞాపిక , బొకే ,శాలువాలతో ఘనంగా సత్కరించారు.

సూర్య

శనివారం 21 జూన్ 2025

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యవంతమైన జీవితం



**భీమునిపట్నం, జూన్ 20, మేజర్‌న్యూస్:** తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా యోగాంధ్ర కార్యక్రమం ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో లక్ష్యాలు కనుగుణంగా సామరస్యం మరియు శాంతి కోసం యోగా అనే నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహించినారు. అవంతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు, మాజీమంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగా వలన శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యానికి యోగాభ్యాసము సులువైన సాధనమని శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కళాశాలలో యోగాభ్యాస ప్రదర్శన నిర్వహించినారు. అవంతి కళాశాలలో జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది విద్యార్థులు వివిధ రకాల యోగాసనాలను ప్రదర్శించారు. యోగాలో వివిధ యోగ భంగిమల ప్రాముఖ్యతను వివరించారు 2025 యోగాంధ్ర లక్ష్యాలను నొక్కి చెప్పారు. సమగ్ర ఆరోగ్యం మరియు శ్రేయస్సుకోసం ప్రతి ఒక్కరు యోగాను వారి దినచర్యలో భాగంగా చేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ, కళాశాల డైరెక్టర్ డా. ఏ. చంద్రశేఖర్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షరీఫ్, ఫిజికల్ డైరెక్టర్స్, అధ్యాపకులు, భోదన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వర అభయాంజనేయ ఆలయ వార్షికోత్సవం



**ఆరిలోవ, జూన్ 20, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 12వ వార్డు లీలా సుందరయ్య నగర్ లో వెలసిన శ్రీ విఘ్నేశ్వర అభయాంజనేయ దత్తాత్రేయ సహిత షిరిడి సాయి దేవాలయం 15వ వార్షికోత్సవం గ్రామ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా పార్లమెంటరీ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా టిడిపి యువ నాయకులు వెలగపూడి ప్రతాపరుద్ర పాల్గొని భక్తులకు ఆయన చేతుల మీదుగా అన్నదాన ప్రసాదాన్ని వడ్డించారు. ఆయనతోపాటు గ్రామ అధ్యక్షులు, విశాఖ జిల్లా పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, గ్రామ కమిటీ సభ్యులు పూడి శ్రీనివాసరావు, బందారు శంకర్రావు, చప్ప సూర్య కుమార్, కర్రి కృష్ణ, వేమలి ఈశ్వరరావు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జగనే అంటే నమ్మకం - చంద్రబాబు మోసం



**ఆరిలోవ, జూన్ 20, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13 వ వార్డు, ఏ ఎస్ ఆర్ నగర్, లక్ష్మీ నగర్ లో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు ఆదేశాల మేరకు జగనే నమ్మకం, చంద్రబాబు మోసం అనే కార్యక్రమాన్ని వైసీపీ వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్, సత్యాల సాగరిక,వనం వరలక్ష్మి, సుబ్బారావు, హిజ్రా సత్యనారాయణ,వాసు, కాకర గోవింద్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పద్మనాభంలో రెచ్చిపోతున్న అక్రమ గ్రావెల్ మాఫియా



**పద్మనాభం, జూన్ 20, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలోని ప్రతి రోజు అక్రమ గ్రావెల్,మట్టిదంద తరలింపు యదేచ్ఛగా కొనసాగుతుంది. మండల కేంద్రంగా అక్రమ గ్రావెల్,మట్టి దందా వలన రోజుకు లక్షల్లో సంపాదిస్తున్నారు. ఈ గ్రావెల్ తవ్వకాలకు రెవెన్యూ,మైన్స్ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా గ్రామం తవ్వకాలు జరుగుతున్నాయి. మైన్స్,రెవెన్యూ,పోలీస్ అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.యదేచ్ఛగా రాత్రి 10 నుంచి 4 గంటల సమయంలో గ్రావెల్, మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఫిర్యాదుదారులు జెసిబి, లారీల వీడియో,ఫోటోలను అధికారులకు పంపిన స్పందన శూన్యం. ఆధారాలతో ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోకపోగా, ఎవరైతే ఫిర్యాదు చేస్తున్నారో వాళ్ల యొక్క ఫోన్ నెంబర్ ను, వారి యొక్క వివరాలను అధికారులే ఈ మాఫియాకు అందిస్తున్నారు. ఈనెల 19వ తేదీ రాత్రి పద్మనాభం మండలానికి కూత వేటు దూరంలో(500 మీటర్లు) ఉన్న కృష్ణాపురం పంచాయతీ నుంచి ఈనెల 19 (శుక్రవారం)రాత్రి 10 గంటలనుంచి నాలుగు గంటల సమయంలో జెసిబి,సుమారు 30 లారీలతో కురపల్లి,రేవిడి,మహారాజుపేట జంక్షన్ మీదుగా అక్రమంగా తరలించి లక్షలు రూపాయల గ్రావెల్, మట్టి మాఫియా వ్యాపారం జరుగుతున్నట్టు స్థానికుల సమాచారం.ప్రజలు నిద్రావస్థలో ఉన్న రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజామున 4 గంటల సమయంలో మాత్రమే అక్రమ మాఫియా దందా జరుగుతున్నట్టు తెలుస్తోంది.అయితే కొంతమంది యువకులు సంఘటన స్థలానికి రహస్యంగా చేరుకొని జెసిబి,లారీలకు వీడియోలు, ఫోటోలు తీసి పోలీస్, రెవెన్యూ యంత్రాంగానికి వాట్సాప్ లలో పంపిస్తున్నప్పటికీ చర్యలు శూన్యమని వాపోతున్నారు.అంతేకాకుండా ఫోన్లు చేసి సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించిన పోలీస్, రెవెన్యూ ,మైన్స్ అధికారులు స్విచ్ ఆపి మాఫియా ముఠా నాయకుడికి సహకరిస్తున్నారు.ఎవరైనా అధికారులకు ఫోన్లో చేస్తే ఆయా నెంబర్లను గ్రావెల్, మట్టి మాఫియా నాయకుడికి సమాచారం ఇవ్వడంతో ,ఫిర్యాదుదారులపై మాఫియా నాయకుడు తన అనుచరులతో బెదిరింపులకు పాల్పడుతున్నట్టు వినికిడి.దీంతో కొంతమంది ఫిర్యాదు చేయడానికి ముందుకు రావడం లేదు.అలాగే పోలీసులు కూడా అర్ధరాత్రి మీరెందుకు ఆయా ప్రాంతాల్లో తిరుగుతున్నారని ,మిమ్మల్ని అనుమానతులుగా గుర్తించి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయవలసి వస్తుందని హెచ్చరికలు చేస్తుండడంతో ఫిర్యాదులు భయభ్రాంతులను చెందుతున్నారు.దీంతో మట్టి మాఫియా నాయకుడికి,వారి అనుచరులకి గ్రావెల్, మట్టి అక్రమ తరలింపుకు అధికారుల అండదండలు పుష్కలంగా ఉండడంతో రోజు లక్షలు సంపాదిస్తూ మండలంలోని పలు గ్రామాల్లో చెలరేగిపోతున్నారు.అక్రమ గ్రావెల్, మట్టి తరలింపు చేస్తూ పోలీస్,అధికార యంత్రాంగానికి వారి వ్యాపారాల్లో వాటాలిస్తున్నట్లు స్థానికుల వాపోతున్నారు. మండలం అంతా కోడై కూస్తున్న అధికారులు, పోలీస్ వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పై పనులు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

## ఘనంగా రివెన్యూ దినోత్సవం

### ఉద్యోగులకు సన్మానం



**పలాస, జూన్ 20, మేజర్‌న్యూస్:** రివెన్యూ దినోత్సవం సందర్భంగా పలాస తహసిల్దార్ కార్యాలయంలో ఇన్ చార్జి తహసిల్దార్ వాయిలపల్లి గిరిబాబు అద్వర్యంలో ఉత్తమ సేవలు అందించిన రివెన్యూ అధికారులకు శుక్రవారం కార్యాలయ ఆవరణలో సన్మానించారు.ఈ సందర్భంగా ఇన్ చార్జి తహసిల్దార్ వాయిలపల్లి గిరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వంలో రివెన్యూ శాఖ ఎంతో కీలకమైనదని అన్నారు.ఈ శాఖ ద్వారా ఎన్నో రంగాల వారికి జననం నుంచి మరణం వరకు వివిద రకాల సేవలు అందించ గలగుతున్నామని అన్నారు.అందులో ముఖ్యంగా రైతులకు ఎక్కువుగా సేవలు అందించే అవకాశం ఉందన్నారు. రెవెన్యూశాఖ లో ఉద్యోగం రావడం పూర్వజన్మ సుకృతం గా బావించాలన్నారు. ఉద్యోగంలో ఉన్న వారంతా బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు ఖగేశ్వరరావు, ప్రసాదరావు,సర్వేయర్ గిరి,రెవెన్యూ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పియం జుగా సేవలు సద్వినియోగంచేసుకొండి

### ఐటిడిఏ ఏపీఓ చినబాబు విజ్ఞప్తి







**కొత్తూరు, జూన్ 20, మేజర్‌న్యూస్:** పియం జుగా సర్వే ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందుతాయని, వాటిని ప్రజలు వినియోగించుకోవాలని ఐటీడిఏ ఏ పివో జి చినబాబు అన్నారు. కొత్తూరు మండలంలోని అల్తీ గ్రామంలో శుక్రవారం జుగా గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్బంగా ఏ పివో చినబాబు మాట్లాడుతూ పియం జుగా సర్వే ద్వారా గుర్తించిన వివిధ రకాల ప్రజా సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.ఈ సర్వే ద్వారా అందే సేవలు పై అవగాహన కల్పించారు.ఇప్పటి వరకు ఆధార్ కార్డులు ,రేషన్ కార్డులు , హెల్త్ కార్డులు,బర్త్ సర్టిఫికకేట్లు ,గ్యాస్ కనెక్షన్ ,బ్యాంక్ ఏకౌంట్లు లేనివారు పియం జుగా సర్వే ద్వారా ఆయా శాఖలా ద్వారా పొందవచ్చునని ఆయన అన్నారు.ఈ నెల 16 నుండి 30 వరకు ఎంపిక చేసిన గ్రామాల్లో పియం జుగా గ్రామ సభలు నిర్వహించి అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఐటీడిఏ పరిధిలో రెండు జిల్లాల్లో 88గ్రామాల్లో పియం జుగా గ్రామసభలు నిర్వహించడం జరువుతుందని అన్నారు. దీనికి సంభందించి పార్వతీపురం జిల్లాలో 54, శ్రీకాకుళం జిల్లా లో 34 గిరిజన గ్రామాలు ఎంపిక చేసినట్లు ఏ పివో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిడి అన్న దొర ,యంపిడిఓ వి నీరజ , మండల స్థాయి అధికార్లు , సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాటు సారా రహిత గ్రామముగా నెలబొంత




**మెలియాపుట్టి, జూన్ 20, మేజర్‌న్యూస్:** నవోదయం 2.0 లో భాగంగా నాటుసారా నిర్మూలనకై మెలియపుట్టి మండలం నెలబొంతు గ్రామం లో గ్రామకమిటీ సమావేశం శుక్రవారం ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్వహించారు. ఇటీవల కాలం లో నేల బొంతు గ్రామంలో నాటుసారా కేసులు లేనందువల్ల నేల బొంతు గ్రామాన్ని నాటుసారా రహిత గ్రామంగా గుర్తించడం జరిగిందని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. ఈసమావేశంలో గ్రామ సర్పంచ్ ఆదిలక్ష్మి, ఎంపీటీసీ నాగేశ్వరరావు,పంచాయతీ సెక్రటరీ నాగమణి, లలిత కుమారి, ఝాన్సీ, దత్తత అధికారి రమణమూర్తి, ఎక్సైజ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు లో వెన్నుపోటు పుస్తకావిష్కరణ



**కొత్తూరు, జూన్ 20, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కొత్తూరు, శ్రీకాకుళం రోడ్ లో వైయస్సార్ విగ్రహం వద్ద వెన్నుపోటు పుస్తకాన్ని వైసీపీ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ మాట్లాడుతూ యం డి యు వాహనాలను కూటమి ప్రభుత్వం రద్దు చేసిన తర్వాత రేషన్ కోసం కొండలు నడచి రేషన్ డిపోలకు అష్ట కష్టాలు పడి రావాల్సిన పరిస్థితి కల్పించిందని ఆరోపించారు. మైదాన ప్రాంతాలాలో రెండు మూడు గ్రామాలకు ఒక డిపో ఉన్నందున ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా ప్రజలకు వెన్ను పోటు పొడిచిందన్నారు. స్థానిక యం పిపి సవర సావిత్రి , వైసీపీ మండల అధ్యక్షులు గండివలస ఆనందరావు, కృష్ణ మోహన్, సర్పంచ్ యర్లంకి ధర్మరావు, వి లక్ష్మీనారాయణ, దూలి అప్పన్న ,రాజుల నాయుడు,బి గుమ్మయ్య , సవర రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

## బోరుభద్ర పాఠశాలకు పూర్వపు విద్యార్థులు ప్రింటర్ వితరణ




**సంతబొమ్మాళి, జూన్ 20, మేజర్‌న్యూస్:** బోరుబధ్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు అవసరములు నిమిత్తం 2000 -2005 బ్యాచ్ విద్యార్థులు 12000 విలువ చేసే ప్రింటర్ వితరణ చేసారు. ప్రధానోపాధ్యాయులు రవికుమార్ మాట్లాడుతూ స్కూల్ అవసరములు తెలుసుకుని ప్రింటర్ వితరణ చేసిన 2005 పదవతరగతి బ్యాచ్ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోరుబధ్ర సిబ్బంది, పూర్వపు విద్యార్థులు ముద్దపు ఆనందరావు, రవికుమార్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ డే..



**నరసన్నపేట, జూన్ 20, మేజర్‌న్యూస్:** నరసన్నపేట తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ డే నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ తహసిల్దార్ చల్ల. నమః శివాయ ను ఘనంగా సన్మానించారు. సామాన్య ప్రజలకు రెవెన్యూ డిపార్ట్మెంట్ అత్యంత అవసరమైన సేవలు అందిస్తుందని, ప్రజా సేవలను అందించడంలో రెవెన్యూ ఉద్యోగులు ముందుంటారని ఈ సందర్భంగా తహసిల్దార్ సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దారులు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, సర్వేర్లు, గ్రామరెవెన్యూ అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న యోగ సైకత శిల్పం




**ఆమదాలవలస, జూన్ 20, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమదాలవలస మండలం గాజులకొల్లివలసలో సైకత శిల్పి గేదెల హరికృష్ణ వేసిన సైకత శిల్పం ఆకట్టుకుంటుంది. భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యోగా చేస్తున్నట్టు ఈ సైకత శిల్పాన్ని రూపొందించాడు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వివరించాడు. యోగాతో కలిగే లాభాలను గురించి రూపొందించారు.

## ఆగని పందుల సంచారం...

**- పంచాయితీ నిబంధనలు ఉల్లంఘన.**

**- ప్రశ్నిస్తున్న స్థానికులు..**

**- పోలీసులకు ఫిర్యాదు చేస్తాం: ఉపసర్పంచ్.**



**నరసన్నపేట, జూన్ 20, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో పందుల సంచారం పై ఇటీవల మేజర్ పంచాయితీ చర్యలు చేపట్టి పెంపకం దారులను హెచ్చరించింది. వారి నుండి లిఖితపూర్వకముగా పట్టణంలో పందుల సంచారం/ పెంపకం నిర్వహించమని ఒప్పంద పత్రం తీసుకున్నారు. రెండు రోజులు గడవక ముందే నరసన్నపేట పట్టణంలోని గాంధీ నగర్ 1వ వీధి, పరిసర ప్రాంతంలో పందుల సంచారాన్ని స్థానికులు సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. పందుల సంచారం పై గ్రామపంచాయతీ కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సమాధానముగా ఉప సర్పంచ్ కృష్ణబాబు స్పందిస్తూ పందుల పెంపకం దారులను హెచ్చరించడం జరిగిందని, పోలీసులకు ఫిర్యాదు చేస్తామని, అప్పటికి వినకపోతే అపరాధ రుసుము విధించి చర్యలు చేపడతామని సమాధానం ఇచ్చారు. నరసన్నపేట పట్టణంలోని గాంధీ నగర్ ఒకటి ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు అపరిశుభ్రత పెంచి పోషించడం వల్ల ఈ పందుల సంచారముతోపాటు దుర్వాసన కూడా వెదజల్లుతుంది. పలుమార్లు గ్రామపంచాయతీ సిబ్బంది హెచ్చరించినప్పటికీ పరిస్థితిలో మార్పు రావడంలేదని స్థానిక వీధివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది నిర్లక్ష్యం కారణంగా వీధి అందరికీ సమస్య తప్పడం లేదని వాపోతున్నారు.

## కూటమి పాలనలో ప్రజలకు వెన్నుపోటు



**మెలియాపుట్టి, జూన్ 20, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పాలనలో ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని మెళియాపుట్టి మండల వైసీపీ కన్వీనర్ పోలాకి జయమునిరావు అన్నారు. శుక్రవారం మెలియాపుట్టి మండల కేంద్రంలో వైయస్ఆర్ విగ్రహం వద్ద వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపిం చారు. ఈ కార్యక్రమములో భాస్కర్ దాస్, సలాన చిట్టి బాబు , పరపటి యోగేశ్వరరావు, కర్రీ రాము, ఎం. మణికంఠ, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సికిల్ సెల్ అవగాహన





**శ్రీకాకుళం, జూన్ 20, మేజర్‌న్యూస్:** భారత రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సికిల్ సెల్ దినోత్సవం, యోగా ఆంధ్ర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రజారోగ్యంపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖతో కలిసి ఈ రెండు కార్యక్రమాలు చేపట్టారు. వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ఆవరణలో సికిల్ సెల్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ వ్యాధి లక్షణాలు, ముందస్తు నిర్ధారణ, చికిత్స అంశాలపై ప్రజలకు సమాచారం ఇచ్చారు. ప్రజల్లో జన్యుపరమైన వ్యాధులపై చైతన్యం కల్పించడమే లక్ష్యంగా చేపట్టారు. అనంతరం రెడ్‌క్రాస్ యోగా శిక్షణా కేంద్రంలో యోగా ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. యోగా ప్రాముఖ్యతను వివరించారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా అవసరమని స్పష్టం చేశారు. రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షులు, వైద్యాధికారులు, యోగా శిక్షకులు పాల్గొన్నారు. సమాజంలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో రెడ్‌క్రాస్ కీలకపాత్ర పోషిస్తోందని వారు పేర్కొన్నారు.

## భూముల సమస్యల పరిష్కారానికి ఈ 30 చివరి గడువు

### జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

**శ్రీకాకుళం, జూన్ 20, మేజర్‌న్యూస్:** జిల్లాలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లో జాయింట్ పట్టాదారులుగా వెబ్‌ల్యాండ్-2.0లో నమోదైన రైతులు ప్రభుత్వ పథకాలు పొందడంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ప్రత్యేక సబ్ డివిజన్ డ్రైవ్ చేపట్టినట్లు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ శుక్రవారం వెల్లడించారు. ఈ డ్రైవ్‌లో భాగంగా రెవెన్యూ శాఖ సాధారణంగా వసూలు చేసే రూ.500 రుసుమును మినహాయించి, కేవలం రూ.50 నామమాత్రపు దరఖాస్తు రుసుముతోనే జాయింట్ పట్టాల విభజన చేసేందుకు వీలు కల్పించామని ఆయన తెలిపారు. ఈ సేవలు ఉచితంగా లభించనున్నాయని, జూన్ 30వ తేదీ లోపు సంబంధిత గ్రామ సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. భూవివరాల విభజన అనంతరం అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఇతర పథకాల కోసం రైతులు అర్హులుగా పరిగణించబడతారని జేసీ స్పష్టం చేశారు. ఇప్పటికే పథకాల ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న జాయింట్ పట్టాదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అన్నదాత సుఖీభవలో అర్హత కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసినవారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వివరించారు. పేద రైతులకు ఇది గొప్ప అవకాశమని, జూన్ 30వ తేదీలోపు దరఖాస్తు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.